


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






సంక్షేమమే కూటమి లక్ష్యం: మంత్రి డోలా

5

## స్ఫూర్తినిచ్చే గౌరవమిది!



"భగవంత్ కేసరి" 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే దక్కుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషివల్లే విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోంది.

## జాతీయ అవార్డు ఆనందదాయకం

పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమాకు 2023గాను జాతీయ ఉత్తమ తెలుగు చిత్రం అవార్డు రావడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు.

- వివరాలు 5 లో..

# మగ్గాలకు ఉచిత విద్యుత్

- చేనేతలకు చేయూతనిచ్చే నిర్ణయం ప్రకటించిన సీఎం
- కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
- త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం...
- మహిళలను కించపర్చేవాళ్లను జగన్ ప్రోత్సహిస్తున్నాడు
- చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
- జమ్మలమడుగు ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- 'పేదల సేవలో' భాగంగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

2



జమ్మలమడుగు (చైతన్య రథం): చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్‌లూమ్ ఉన్నవారికి 200 యూనిట్లమేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7న అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజునుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్టు తెలిపారు.

# పర్యాటకంగా గండికోట



- అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం
- డిసెంబరు 26, 27 తేదీల్లో ఉత్సవాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి
- సాస్కి కింద పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన
- వివిధ పర్యాటక ప్రాజెక్టులకు రూ.500 కోట్ల ఒప్పందాలు
- గండికోటలో ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన సీఎం

3

కడపజిల్లా/ గండికోట (చైతన్య రథం): పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం గండికోట వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు.. గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రకృతి వరప్రసాదంగా ఏర్పడిన గండికోట ప్రాంతం భారత్ గ్రాండ్ కాన్యన్‌గా పేరొందిందన్నారు. దీంతోపాటు 13వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించి, తర్వాత విజయనగర రాజులు పాలించిన ఈ ప్రాంతం చారిత్రక సంపదకు ప్రతిరూపమని స్పష్టం చేశారు. గండికోట ప్రాంతాన్ని సాస్కీ కింద రూ.78 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

## పెద్దిరెడ్డి.. చంద్రబాబు క్లాస్‌మేట్స్ కాదు

# జగన్ చెప్పేది పచ్చి అబద్ధం మాత్రమే!

పెద్దిరెడ్డి, చంద్రబాబును కొట్టాడని.. ఆ కక్షతో మిథున్‌రెడ్డిని జైల్లో పెట్టించారని జగన్ నెల్లూరులో పెద్ద అబద్ధం చెప్పారు. వేలమంది ప్రాణాలు తీసి, లక్షలాదిమంది ఆరోగ్యాల్ని నాశనం చేసిన విషపూరిత జె-బ్రాండ్ మద్యం దోపిడీనుండి ప్రజల దృష్టి మళ్లించడానికే అబద్ధాలు చెబుతున్నాడు. పరామర్శల పేరుతో అరాచకం సృష్టిస్తున్నాడు.

1996లో చంద్రబాబు సీఎం అయ్యేనాటికి పెద్దిరెడ్డి ఆర్థిక, రాజకీయ స్థితి సామాన్యమైనదే. కక్షతో పెద్దిరెడ్డిని ఏమైనా చేయాలనుకుంటే 1996-2004 మధ్య చంద్రబాబు సీఎంగా వున్నపుడే చేసేవారు. అప్పుడు పెద్దిరెడ్డి చిన్న కాంట్రాక్టరు మాత్రమే. 2004లో వైఎస్ సీఎం అయిన తరువాత జలయజ్ఞంలో పెద్దిరెడ్డి ఒక వెలుగు వెలిగాడు. 2019-24 మధ్య జగన్ పాలనలో వేలకోట్లకు పడగలెత్తారు.

పెద్దిరెడ్డి, చంద్రబాబు క్లాస్‌మేట్ కాదు. 1973-75లో పెద్దిరెడ్డి సోషియాలజీలో ఎంఏ చేశాడు. 1975నాటికే చంద్రబాబు ఎకనామిక్స్‌లో రీసెర్చ్ స్కాలర్‌గా ఉన్నారు. ఎస్వీ యూనివర్శిటీ హాస్టల్లోని 'ఏ' బ్లాక్‌లో చంద్రబాబు వుండగా.. పెద్దిరెడ్డి 'సి' బ్లాక్‌లో ఉండేవారు. డిగ్రీలో కూడా చంద్రబాబు ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో చదవగా.. పెద్దిరెడ్డి ఎస్‌జీఎస్ కాలేజీలో చదివేవారు. ఇరువురకూ ఎక్కడా ప్రత్యక్షంగా కొట్లాడుకున్న రుజువు ఒక్కటి కూడా లేదు. క్లాస్‌మేట్స్ కొట్టారనే జగన్ ప్రచారం పెద్ద అబద్ధం మాత్రమే.

వాస్తవానికి 'సి' బ్లాక్ హాస్టల్లో పెద్దిరెడ్డి గ్రూప్‌నకు నారాయణప్ప, పద్మనాభనాయుడు మధ్య కొట్లాట జరిగింది. అందులో పెద్దిరెడ్డి హాస్టల్‌లోని ఫస్ట్‌ఫ్లోర్ నుంచి గ్రౌండ్‌ఫ్లోర్‌కు దూకి తప్పించుకున్నాడు. మరో సందర్భంలో పురుషోత్తమరెడ్డికి, పెద్దిరెడ్డికి మధ్య అమ్మాయి విషయంగా కొట్లాట జరిగింది. పెద్దిరెడ్డికి చంద్రబాబుకు మధ్య కొట్లాట ఎప్పుడూ జరగలేదు. జగన్ చెప్పేది అబద్ధం.

ఎకనామిక్స్‌లో రీసెర్చ్ స్కాలర్‌గావున్న చంద్రబాబు 1977లో బీసీ సామాజిక వర్గానికి చెందిన గీతానాథ్‌ను ఛైర్మన్‌గాను, బలిజ సామాజిక వర్గానికి చెందిన అంతరాజ్ మోహన్‌ను ఎస్వీ యూనివర్శిటీ సెక్రటరీగా గెలిపించారు. ఒక బీసీ విద్యార్థి ఎస్వీ యూనివర్శిటీ ఛైర్మన్ కావడం అదే మొదటిసారి. బీసీలకు, బలిజలకు కొమ్ములు తెచ్చారన్న కక్ష పెద్దిరెడ్డికి చంద్రబాబుపై ఉండేది. చంద్రబాబు అభివృద్ధికాముకుడు, పోరాటధీరుడేగాని.. కక్షసాధింపు మనిషి కాదు. చంద్రబాబుకు కక్ష అంటగట్టి.. జె-బ్రాండ్ మద్యం పాపాలనుంచి జగన్ ప్రజాదృష్టిని మళ్లించలేరు. ఎవరు చేసిన ఖర్మ వారు అనుభవించక తప్పదు. వెయ్యి గొడ్లుతిన్న రాబందు ఒక గాలివానకు కూలక తప్పదు.

**జగన్?**

**- అబద్ధాల పుట్ట**

**- అవినీతి దిట్ట**

**- నేరాల పరాకాష్ట**

**- రాష్ట్రానికి అరిష్ట.**

**- గురజాల మాల్యాద్రి,**
**ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**





# మగ్గాలకు ఉచిత విద్యుత్

- చేనేతలకు చేయూతనిచ్చే నిర్ణయం ప్రకటించిన సీఎం
- కొత్తగా 1.09 లక్షల స్పౌజ్ పింఛన్లకు రూ.520 కోట్లు
- త్వరలో కడప స్టీల్‌ప్లాంట్ పనులు చేపడతాం...
- 2029నాటికి ఉత్పత్తి ప్రారంభించడం ఖాయం
- ఘరానా మోసగాడు జగన్
- మహిళలను కించపర్చేవాళ్లను ప్రోత్సహిస్తున్నాడు
- చెడగొట్టడానికి, పడగొట్టడానికే వైసీపీ ఉంది
- సొంత టీవీ, పత్రికలో తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారు
- జమ్మలమడుగు ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- 'పేదల సేవలో' భాగంగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ
- ప్రజావేదికకు ఆటోలో వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు



జమ్మలమడుగు (చైతన్య రథం): చేనేతలకు చేయూతనిచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు నిర్ణయాన్ని వెల్లడించారు. శుక్రవారం కడప జిల్లా జమ్మలమడుగులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం ఈ ప్రకటన చేశారు. పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు, హ్యాండ్‌లూమ్ ఉన్నవారికి 200 యూనిట్లమేర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈనెల 7న అంతర్జాతీయ చేనేత దినోత్సవం రోజునుంచి ఈ పథకం అమల్లోకి రానున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించడంతోపాటు పెట్టుబడుల కోసం ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలను, సింగపూర్ పర్యటన విశేషాలను వెల్లడించారు. ఇదే సమయంలో వైసీపీ విధానాలను ఎండగట్టారు. చంద్రబాబు మాట్లాడుతూ... "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు, రాష్ట్ర బ్రాండ్ పెంచేందుకు సింగపూర్ వెళ్లొచ్చాను. నేను ఎక్కడున్నా 1న పేదల సేవలో పాల్గొనేలా చూసుకుంటున్నాను. అవసరమైతే నా కార్యక్రమాలు వాయిదా వేసుకుంటాను. ప్రతినెలా 1న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏదో మొక్కుబడిగా కాకుండా బాధ్యతగా నిర్వర్తిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షలమందికి రూ.33 వేలకోట్లు వెచ్చిస్తున్నాం. దేశవ్యాప్తంగా పెన్షన్ల కోసం ఇంతపెద్ద మొత్తంలో ఖర్చు చేసేది ఏపీనే. మన రాష్ట్రం తర్వాత తెలంగాణ రూ.8,170 కోట్లు, కేరళ రూ.7,295 కోట్లు, హర్యానా రూ.7,194 కోట్లు, వెస్ట్ బెంగాల్ రూ.5,460 కోట్లు, రాజస్థాన్, రూ.5,160 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారు. 1,08,499 మందికి కొత్తగా వితంతు పింఛన్లు ఇచ్చేందుకు రూ.43.40 కోట్లు విడుదల చేశాం. రెండు నెలలపాటు పింఛన్లు తీసుకోకపోయినా మూడు నెలలు కలిపి ఒకేసారి ఇస్తున్నాం. ఆస్పత్రుల్లోవున్న 14,703 మందికి, వృద్ధాశ్రమాల్లోవున్న 20,587 మందికి, ఒక సచివాలయ పరిధినుంచి మరో సచివాలయ పరిధికి వెళ్లిన 31,496 మందికి, హాస్టళ్లలో ఉంటున్న దివ్యాంగ విద్యార్థులకు 3,683 మందికి ఇస్తున్నాం. ఇవికాకుండా ఈనెల నుంచి కొత్తగా 1.09 లక్షల మందికి వితంతు ఫించన్లు అందిస్తున్నాం. దీనికోసం రూ.520 కోట్లు ఖర్చు పెడుతున్నాం' అని సీఎం వివరించారు.

## చెడగొట్టడం తేలిక.. నిలబెట్టడమే కష్టం

'దేన్నైనా చెడగొట్టడం, పడగొట్టడం చాలా తేలిక. నిలబెట్టడమే చాలా కష్టం. విధ్వంసం చేయడం నిమిషం పని. గత ఐదేళ్లు అదే జరిగింది. కేంద్రం ప్రాయోజిత పథకాలు నిలిపేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మే నెలలో జరిగిన మహానాడు వేదికగా కడప స్టీల్ ప్లాంట్ పనులు మొదలు పెడతామని చెప్పాం. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జిందాల్ సంస్థ ముందుకొచ్చింది. రూ.4,500 కోట్లతో తొలిదశ, రూ.11,850 కోట్లతో రెండోదశ పనులు చేపడుతుంది. 2029కల్లా ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టు వస్తే జమ్మలమడుగుతోపాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాం. సాస్కి పథకం కింద రూ.80 కోట్లతో కేంద్ర పర్యాటకశాఖ పనులు చేపడుతోంది. అందమైన లోయలున్న గండికోటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం. 100 అడుగుల ఎత్తులో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. ఓవైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్ట మధ్యలో కడప దుర్గా... ఈ మూడింటిని అనుసంధానం చేస్తే పర్యాటకంగా సీమ అభివృద్ధి చెందుతుంది' అని సీఎం వివరించారు.

## నాలుగు ఉమ్మడి జిల్లాలకు సాగునీరు

'రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్నాం. నాడు హంద్రినీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. తెలుగుగంగ ద్వారా సీమకు నీళ్లిచ్చాకే చెన్నైకి వెళతాయని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్. హంద్రీనీవా పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షలమందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఒక్క ఏడాదినే రూ.3,890 కోట్లు ఖర్చు చేశాం. జూలైలోనే మల్యాల ఎత్తిపోతలనుంచి సీమ జిల్లాలకు నీరు విడుదల చేశాం. ఫేజ్-2 పనులు త్వరలో పూర్తిచేసి కడప జిల్లాలో 37,500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గండికోట ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తి చేశాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## జగన్ ఘరానా మోసగాడు..

'వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘరానా మోసగాడు. సొంత పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని తప్పుడు ప్రచారాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. సాక్షి మీడియాను అనుసరిస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టే. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన వ్యక్తిని మందలించాల్సిందిపోయి... ఇంకా నోటికొచ్చినట్టు మాట్లాడాలని ప్రోత్సహించడాన్ని ఏమనాలి? పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తి తన పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలను క్రమశిక్షణలో ఉంచాలి. వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తుంటారు. ఆనాడు వివేకానందరెడ్డికి గుండెపోటు అని సాక్షిలో వేశారు. తర్వాత గొడ్డలిపోటు అని తేలింది. నా చేతిలో కత్తిపెట్టి నేను చంపించానని రాశారు. బంగారుపాళ్యం పర్యటన దృశ్యాలను నెల్లూరు పర్యటన దృశ్యాలతో కలిపి భారీగా జనం వచ్చినట్టు చూపించారు. జిమ్మిక్కులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసి అసార్యం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## సీమ పారిశ్రామికాభివృద్ధికి రోడ్ మ్యాప్

'పారిశ్రామికంగా సీమ అభివృద్ధి కోసం పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ తయారు చేశాం. సాగుకు ప్రాధాన్యమిస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాం. ఓర్వకల్లు- లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

కర్నూలు, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. ఆర్ అండ్ బీ రోడ్లన్నీ బాగుచేస్తాం. కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ మాత్రమే కాకుండా రూ.43,604 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీలో రూ.44 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లకు పైగా ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే వెచ్చించింది. అవుకు, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి, గండికోట, బ్రహ్మంసాగర్, మైలవరం ప్రాజెక్టులు పూర్తిచేసింది టీడీపీనే. సముద్రంలోకి పోయే నీటిని మనం వాడుకుంటే ఏపీ, తెలంగాణలో కరవుండదు. అదృష్టవశాత్తు రాష్ట్రంలో రిజర్వాయర్లున్నాయి. వాటిలో నీరు నిల్వ పెట్టుకుంటే సాగుకు ఇబ్బంది ఉండదు. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేసే కార్యక్రమానికి టీడీపీనే శ్రీకారం చుట్టింది. దీనివల్ల రైతుల ఆదాయం పెరుగుతోంది' అని సీఎం స్పష్టం చేశారు.

## నేడే అన్నదాత సుఖీభవ


'2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం అందించారు. సుపరిపాలనలో తొలిఅడుగు వేశాం. కేంద్ర సాయంతో కలిపి ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పాం. చెప్పినట్టే శనివారం అన్నదాత సుఖీభవ కింద రైతులందరికీ డబ్బు జమ చేస్తాం. కేంద్రమిచ్చే రూ.2 వేలతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కో రైతుకు రూ.5వేలు చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తాం. గత ప్రభుత్వం రూ.12,500 ఇస్తామని రూ.7,500 ఇచ్చింది. మన ప్రభుత్వం దాన్ని రూ.14,000 వేలకు పెంచింది. ఏది రైతు ప్రభుత్వమో, ఏది రైతు వ్యతిరేక ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించుకోవాలి. అలాగే 90శాతం సబ్సీడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తే గత ఐదేళ్లలో దాన్ని నిలిపేశారు. ఈనెల 15నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం' అని సీఎం ప్రకటించారు. జమ్మల మడుగు నియోజకవర్గంలో 12 చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.30 కోట్లు విడుదల చేస్తాం. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేస్తాం. గండికోట రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకుంటాం' అని భరోసా ఇచ్చారు.

## లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన సీఎం

జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం ప్రజావేదిక కార్యక్రమానికి హాజరయ్యే ముందు పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్ అందించారు. కాసేపు వారితో ముచ్చటించారు. అలివేలమ్మ ఇంట్లో ఉన్న చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఆమెకు పింఛను అందజేసి ఇంటినుంచి బయటకు వస్తున్న సమయంలో పక్షవాతంతో బాధపడుతున్న వెలిగండ్ల మునీంద్ర తనకు పింఛనుమంజూరు చేయాలని అభ్యర్థించారు. అతని పరిస్థితిని చూసిన సీఎం చంద్రబాబు తక్షణమే మునీంద్రకు పింఛనుమంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి ఆటోడ్రైవర్ జగదీష్ ఆటోలో ప్రజావేదికకు చేరుకున్నారు.



# పర్యాటకంగా గండికోట




- అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం
- డిసెంబరు 26, 27 తేదీల్లో ఉత్సవాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి
- సాస్కి కింద పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన
- వివిధ పర్యాటక ప్రాజెక్టులకు రూ.500 కోట్ల ఒప్పందాలు
- గండికోటలో ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన సీఎం

కడపజిల్లా/ గండికోట (చైతన్య రథం): పర్యాటకంగా గండికోట అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం గండికోట వద్ద ఆంధ్రప్రదేశ్ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు.. గండికోట ప్రాంతాన్ని యాంకర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రకృతి వరప్రసాదంగా ఏర్పడిన గండికోట ప్రాంతం భారత్ గ్రాండ్ కాన్యన్‌గా పేరొందిందన్నారు. దీంతో పాటు 13వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించి, తర్వాత విజయనగర రాజులు పాలించిన ఈప్రాంతం చారిత్రక సంపదకు ప్రతిరూపమని స్పష్టం చేశారు. గండికోట ప్రాంతాన్ని సాస్కి కింద రూ.78 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అద్భుతమైన పర్యాటక కేంద్రంగా గండికోటను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే పర్యాటకులు బసచేసేలా స్టార్ హోటళ్ల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పర్యాటక ప్రాంతాల్లో 50 వేల హోటల్ గదుల నిర్మాణం చేసేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్‌తో పాటు, ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్‌తో పాటు కోటవద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శించినవారికి మంచి అనుభూతి కలిగేలా రోప్‌వే, గ్లాస్ బాటమ్ వాక్‌వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది చివరికల్లా టెంట్ సిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గ్రాండ్ కాన్యన్‌ను ఆకాశం నుంచి వీక్షించేందుకు హెలిరైడ్స్ కూడా సెప్టెంబరు నుంచి మొదలవుతాయన్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి వస్తాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## రూ.500 కోట్ల విలువైన పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు

రాష్ట్రంలోని వేర్వేరుప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉద్దేశించిన ఒప్పందాలు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. ఈజ్ మైట్రిప్,హిల్టన్ హోటల్స్ సహా వివిధ సంస్థలు ఏపీ టూరిజం కార్పొరేషన్‌తో రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాయి. గండికోటతోపాటు శ్రీశైలం, మంత్రాలయం, తిరుపతి తదితర ప్రాంతాల్లో హోటళ్ల నిర్మాణం, అడ్వెంచర్ స్పోర్ట్స్, హై రోప్, కయాకింగ్, జెట్ స్కీయింగ్‌లాంటి ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఒప్పందాలు కుదిరాయి. కేంద్రప్రభుత్వ పథకాలైన సాస్కి, స్వదేశ్ దర్శన్ పథకాల కింద గండికోట, బొర్రా గుహలు, అహోబిలం, నాగార్జునసాగర్ ప్రాంతాల్లో వివిధ టూరిజం ప్రాజెక్టులను సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఏపీలో అమలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నామని అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎకో టూరిజం, అడ్వెంచర్, క్రూయిజ్, వెల్‌నెస్, కారావాన్, గోల్ఫ్, హెరిటేజ్, టెంపుల్ టూరిజం ప్రాజెక్టులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. విశాఖ, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోటలను 7 యాంకర్ హబ్‌లుగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. అలాగే 25 థీమాటిక్ సర్క్యూట్‌లను కూడా ప్రకటించామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలను కూడా ప్రోత్సహిస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో 8 పర్యాటక ఈవెంట్లను నిర్వహించటంతో పాటు జిల్లాల వారీగానూ కార్యక్రమాలు, టూరిజం ఫెస్టివల్స్ నిర్వహిస్తామన్నారు. అంతకుముందు గండికోట గ్రాండ్ కాన్యన్ సందర్శించిన ముఖ్యమంత్రి అక్కడే ఉన్న టూరిస్ట్ గైడ్, పర్యాటకులతో కొద్దిసేపు ముచ్చటించారు.












జమ్మలమడుగు మండలం గూడెంచెరువులో లబ్దిదారు ఉల్సాల అలివేలమ్మ ఇంటికెళ్లి వితంతు పింఛన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అందించారు. ఆమె కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెద్దకుమారుడు వేణుగోపాల్‌కు చెందిన చేనేత మగ్గాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. 1వ తరగతి చదవుతున్న తన ఆరేళ్ల కుమారుడు హర్షవర్ధన్‌కు 'తల్లికి వందనం' కింద లబ్ధి చేకూరిందని వేణుగోపాల్ సీఎంకు తెలిపారు. అనంతరం అలివేలమ్మ చిన్నకుమారుడు, ఆటోడ్రైవర్ జగదీష్‌తో మాట్లాడారు. అదే ఆటోలో సీఎం చంద్రబాబు ప్రజావేదిక వరకు ప్రయాణించి.. ఆటోలోనే అతని కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.









# నేతన్నలకు చంద్రన్న గుడ్ న్యూస్

- 7నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం
- మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు
- ఏటా రూ.125 కోట్ల వ్యయం
- 65 వేల చేనేత కుటుంబాలకు లబ్ధి
- ఉచిత విద్యుత్ పథకం అమలుపై మంత్రి సవిత హర్షం
- నేతన్నలకు ఆర్థిక నిచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేతలకు గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం కింద మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం రోజు నుంచి వర్తింపజేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలుతో మరో ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు అమలుచేసినట్లయింది. 2019-24 మధ్య అయిదేళ్ల పాటు ఆనాటి ప్రభుత్వ సహాయ నిరాకరణ వల్ల చేనేత కార్మికులు అన్ని విధాలా నష్టపోయారు. ఇదే విషయం గుర్తించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్... చేనేత కార్మికులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, చేనేతలకు లబ్ధి కలిగేలా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. నేత్నలకు 365 రోజుల పాటు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రూ.10 వేల కోట్లతో నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చారు. ఈ పాలసీ ద్వారా 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. మొదటి ఏడాది పెన్షన్ల రూపంలోనే రూ.370.89 కోట్లు లబ్ధిదారులకు చెల్లించారు. చేనేతలకు త్రిఫ్ట్ పథకం కింద 2024-25లో రూ.5 కోట్లు, 2025-26లోనూ త్రిఫ్ట్ పథకానికి మరో రూ.5 కోట్లు కేటాయించారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నారు. నేటితరం అభిరుచులకు అనుగుణంగా నూతన వస్త్రాల తయారీలో అయిదు జిల్లాల్లో నేతన్నలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. చేనేత వస్త్రాల విక్రయాలకు రాష్ట్రంతో పాటు దేశంలోని ఏడు నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. ఆప్కో నేతృత్వంలో ఈ కామర్స్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్ల వద్దకే చేనేత వస్త్రాలను డెలివరీ చేస్తున్నారు. జాతీయ హ్యాండ్ లూమ్ అభివృద్ధి ప్రోగ్రామ్ కింద 2024-25లో 10 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. వీవర్స్ ముద్రా స్కీమ్ ద్వారా చేనేతలకు రుణాలు అందజేశారు. ముడి పదార్థాల సరఫరా పథకం నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లు యూనిటీ మాల్ నిర్మిస్తున్నారు. రాయదుర్గం, హిందూపురం, బ్రాండెక్స్ టెక్స్ టైల్స్ పార్కుల అభివృద్ధితో పాటు ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్క్ కూడా నిర్మించబోతున్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికి టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తోనూ ఒప్పందం చేసుకున్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ.10 వేలు విలువ చేసే నూలును అందజేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.

## ఏటా రూ.125 కోట్ల వ్యయం...

చేనేతల ఆర్థిక వృద్ధికి మరో కీలక పథకం ఉచిత విద్యుత్ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు పచ్చజెండా ఊపారు. రాష్ట్రంలో మగ్గాల మీద 50 వేల నేతన్నలు, మర మగ్గాలపై 11,500ల మంది ఆదారపడి జీవిస్తున్నారు. వారందరికీ ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేసేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500ల ఉచితంగా అందజేయనున్నారు.ఇందుకోసం ప్రభుత్వం పై ఏటా రూ.125 కోట్ల మేర భారం పడనుంది.

## నేతన్నలకు జాతీయ చేనేత దినోత్సవ గిఫ్ట్

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు కూటమి ప్రభుత్వం గిఫ్ట్ అందజేసింది. ఉచిత విద్యుత్ పథకం అమలు తీరుతెన్నులపై పెన్షష్ల పండగ నిమిత్తం కడప పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖామంత్రి సవిత చర్చించారు. ఈనెల ఏడో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## మంత్రి సవిత హర్షం

నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేస్తూ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉచిత విద్యుత్ పథకం వల్ల చేనేత కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు మేలు కలిగేలా కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు వారి కుటుంబాలు గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రణాళికలు అమలు చేస్తున్నారన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కలిగించేలా పలు ఒప్పందాలు చేసుకున్నారన్నామన్నారు. త్వరలోనే చేనేత సహకార సంఘాల ఎన్నికలకు నోటిఫికేష్ విడుదల చేస్తామని మంత్రి సవిత వెల్లడించారు.

# బాలకృష్ణకు జాతీయ అవార్డు ఆనందదాయకం: సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): తెలుగు సినీ హీరో, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమాకు 2023 సంవత్సరానికిగాను జాతీయ ఉత్తమ తెలుగు చిత్రం అవార్డు రావడం ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'ఎంతో ప్రేక్షకాదరణ పొందిన చిత్రానికి అవార్డులు దక్కడం గొప్ప విషయం. బాలకృష్ణకు, చిత్ర బృందానికి అభినందనలు, శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.

**సంతోషంగా ఉంది..**

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరిని జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'బాలా మామయ్య నటన, సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలు అందుకున్న భగవంత్ కేసరికి నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా బాలా మామయ్యకు, డైరెక్టర్ అనిల్ రావిపూడికి, చిత్ర బృందానికి అభినందనలు' అని పేర్కొన్నారు.




# ఇచ్చిన మాట తప్పేదిలేదు!



- కూటమి ప్రభుత్వం ప్రతీ హామీనీ అమలు చేస్తుంది
- అన్నదాత సుఖీభవ'ను ప్రారంభించనున్న సీఎం
- సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

దర్శి (చైతన్య రథం): ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. శనివారం జరగనున్న సీఎం చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లను సహచర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. హెలిపాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లనుపరిశీలించిన మంత్రి గొట్టిపాటి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ... అభివృద్ధి సంక్షేమమేలక్ష్యంగా కూడా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచినట్లు గుర్తుచేశారు. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మందికి తల్లికి వందనం నిధులను జమ చేశామని వివరించారు. ఆగస్టు 15నుంచి మహిళల కు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా నేడు రాష్ట్రవ్యాప్తంగా స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా లక్ష వితంతు పింఛన్లను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మొత్తం రూ.7,000 చొప్పున జమ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# సంక్షేమమే కూటమి లక్ష్యం



- రాష్ట్రంలో కొత్తగా 1.9 లక్షల మందికి వితంతు పింఛన్లు
- కొద్ది గంటల్లో రైతుల ఖాతాకు అన్నదాత సుఖీభవ సొమ్ము
- 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- పక్షం రోజుల వ్యవధిలో రెండు సంక్షేమ పథకాలు అమలు
- పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి డోలా

సింగరాయకొండ (చైతన్య రథం): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా శుక్రవారంఉదయం కొండపి నియోజకవర్గంలోని సింగరాయకొండ, మర్రిపూడి మండలం చిమట గ్రామాల్లో మంత్రి పర్యటించారు. ముందుగా సింగరాయ కొండలోని పంచాయతీ కార్యాలయంలో, లబ్ధిదారుల ఇళ్లవద్ద పింఛన్లు అందించారు. అనంతరం ముచ్చట గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ళకువెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి డోలా మాట్లాడుతూ.. ఈరోజు నుంచి రాష్ట్రంలో కొత్తగా లక్షా 8వేల 206 మందికి వితతు పింఛన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 5వేల174 మందికి, కొండపి నియోజక వర్గంలో 799 మందికి, సింగరాయకొండ మండలంలో 157 మందికి, ఈ పంచాయతీ సచివాలయం పరిధిలో 52 మందికి స్పౌజ్ పింఛన్లు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. స్థానిక ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ నెలలో మూడు హామీలు అమలు చేస్తున్నామన్నారు. 2019 నుంచి నిలిచిపోయిన స్పౌజ్ పింఛన్లను ఈనెల నుంచి ఇస్తున్నామన్నారు. రేపు దర్శిలో ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఈనెల 15నుంచి మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు చేస్తున్నామన్నారు.

ఇప్పటికే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేయడం జరుగుచున్నదన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పేదప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు.

# రోడ్ల పనులు పరిగెత్తించండి

## ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

పలమనేరు (చైతన్య రథం): చిత్తూరు, పలమనేరు, మదనపల్లి డివిజన్‌లలో రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆర్ అండ్ బీ మంత్రి జనార్దన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పలమనేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, డీసీసీ బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ చిత్తూరు, మదనపల్లి, పలమనేరు డివిజన్ పరిధిలో ఎండీఆర్ఎస్‌హెచ్, నాబార్డ్ కింద మంజూరైన రహదారి అభివృద్ధి పనులను త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తిచేసి 6 నెలలలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పలమనేరు నియోజవర్గంలో మంజూరైన రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పలమనేరు నియోజకవర్గం పరిధిలో అటు తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల మధ్య ఉన్న రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించడంతో.. ఇంటర్ స్టేట్ ఫండ్స్ నిధుల మంజూరుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇంటర్ స్టేట్ ఫండ్స్ కొరకు నివేదిక సిద్ధం చేసి అంద చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల నాణ్యత విషయంలో రాజీపడవద్దని, నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారలను ఆదేశించారు



చైతన్యరథం

# బనకచర్లపై ద్వేషమెందుకు?

- 3వేల టీఎంసి వృధాజలాల్లో 200 టీఎంసీ వాడుకుంటే అభ్యంతరమా?
- మంత్రి లోకేష్ ఏం తప్పు మాట్లాడారని హరీష్‌రావుకు అక్కసు?
- ఏపీ ప్రజలను పాకిస్థాన్ తీవ్రవాదులుగా భావించొద్దు
- పరస్పరం సహకరించుకుందాం.. అన్నదమ్ముల్లా కొనసాగుదాం
- మంచి మనసుతో బనకచర్లకు సహకరించాలని కోరుతున్నాం
- నెల్లూరులో మీడియాతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




నెల్లూరు (చైతన్య రథం): ఆంధ్ర రాష్ట్రానికి ప్రాణప్రదమైన, ప్రతిష్ఠాత్మకమైన బనకచర్ల ప్రాజెక్టుపై పొరుగు తెలుగు రాష్ట్రంలోని కొందరు రాజకీయ నేతలకు ద్వేషమెందుకని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. వృధాగా సముద్రంలోకి పోతున్న గోదావరి మిగులు జలాల్లో 200 టీఎంసీతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించుకుంటే తెలంగాణకు అభ్యంతరమెందుకన్న మంత్రి లోకేష్ మాటల్లో అభ్యంతరమేముందని ప్రశ్నించారు. ఏపీపై తెలంగాణ బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఎందుకు అక్కసు వెళ్లగక్కుతున్నారని నిలదీశారు. ఏపీ ప్రజలంటే తెలంగాణ సోదరులకు అంత ద్వేషమెందుకని ప్రశ్నిస్తూనే.. తెలుగు ప్రజలంతా బాగుండాలని మేం కోరుకుంటున్నాం. మీరేమో మమ్మల్ని పాకిస్థాన్ పౌరులుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ లేవనెత్తుతున్న అభ్యంతరాలపై శుక్రవారం ఎమ్మెల్యే సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. గోదావరిలో 1540 టీఎంసీ నికరజలాలుగా నిర్ధారించి.. ఏపీకి 572 టీఎంసీ, తెలంగాణకు 968 టీఎంసీ కేటాయించారని గుర్తు చేశారు. అయితే, ఇప్పటివరకు అన్ని ప్రాజెక్టులనుంచి రెండు రాష్ట్రాలు కలిపి 800 టీఎంసీ కూడా వాడుకోలేకపోతున్నాయని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు 301 టీఎంసీ కేటాయింపు మాత్రమే జరిగిందని, ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాక ఆ జలాలను ఇప్పటివరకు ఏపీ వాడుకోలేకపోయిందని సోమిరెడ్డి గుర్తు చేశారు. 'పట్టిసీమ ద్వారా కొంత నీటిని పంపింగ్ చేసుకుంటున్నాం. అయినా ఏటా 2500 నుంచి 3 వేల టీఎంసీ గోదావరి జలాలు వరద రూపంలో సముద్రంలోకి పోతున్నాయి. వరదల కారణంగా గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఏపీ రైతులు, ప్రజలు ఏటా రూ.2 వేల కోట్లు నష్టపోతున్నారు. ఎగువ భాగంలో తెలంగాణ ప్రజలకు ఎలాంటి వరద కష్టాలూ లేవు. ఈ పరిస్థితుల్లో వృధాజలాల వినియోగానికి బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే.. తెలంగాణ సోదరులకు వచ్చిన నష్టమేంటని సోమిరెడ్డి ప్రశ్నించారు. 'తెలుగు బిడ్డలందరం కలిసి పెరిగాం. మీరూ ఉమ్మడి ఏపీలో మంత్రులుగా వ్యవహరించారు. రాష్ట్రం విడిపోయినంత మాత్రాన మన మధ్య విభేదాలెందుకు? సముద్రంలోకి గోదావరి జలాలు వృధాగానైనా పోనిస్తాం కానీ.. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఏపీ వాడుకోవడానికి ఒప్పుకోబోమని హరీష్‌రావు వ్యాఖ్యానించడం బాధాకరం. ఒక్క చుక్క గోదావరి నీటిని కూడా ఏపీ ప్రజలు వాడుకోవడానికి లేదని చెప్పడానికి నోట మాటెలా వస్తుంది? అందరం అన్నదమ్ములమన్న విషయాన్ని తెలంగాణ సోదరులు మరచిపోవడం దారుణం. ఏపీ ప్రజలను పెహల్గాంలో దారుణానికి పాల్పడిన ఉగ్రవాదులుగా పరిగణిస్తున్నారా?' అని సోమిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి నదిమీద తెలంగాణలో ప్రాజెక్టులు కట్టినా అభ్యంతరం చెప్పబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్ వేదికగా ఇప్పటికే స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద 20 రిజర్వాయర్లు కట్టుకుని 450 టీఎంసీ వాడుకుంటున్నారు. నికర జలాలు 1540 టీఎంసీ పక్కన పెడితే మిగులు జలాలను కింద రాష్ట్రం వాడుకునే హక్కుంది. అవి కూడా వాడుకోవడానికి వీల్లేదంటే ఎలా? కాళేశ్వరానికి కేంద్రం స్పష్టమైన అనుమతులు ఇవ్వలేదని మాకు తెలుసు. అయినా కట్టుకున్నారు సంతోషం. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలుంటే కేంద్రానికి నివేదించండి. మేంమాత్రం మా హక్కుగా మిగులు జలాలను రోజుకు 2 టీఎంసీ చొప్పున 200 టీఎంసీ వాడుకుంటాం. ఎగువ ప్రాంతంలో మీరు భారీగా ప్రాజెక్టులు కట్టి మాకు నీళ్లురాకపోతే నష్టపోయేది మేమే కదా. ఐదారేళ్లకు ఒకసారి గోదావరి మిగులు నీళ్లు రాకపోతే ఇబ్బందులు పడేది మేమే కదా. కరవొచ్చినా, వరదొచ్చినా నష్టాలు ఎదుర్కొనేది మేమే. అయినా.. అసలు ప్రాజెక్టే వద్దంటే ఎలా?' అని సోమిరెడ్డి ప్రశ్నించారు. 'ఏపీ ప్రజలతోపాటు తెలంగాణ బిడ్డలూ బాగుండాలని మేం కోరుకుంటున్నాం. హైదరాబాద్ అభివృద్ధి, ఐటీ సంస్థలు, ప్రాజెక్టులు, ఆదాయం, తలసరి ఆదాయం పెరగడం తదితర అంశాలన్నింటినీ చూసి తెలుగు ప్రజలుగా గర్వపడుతున్నాం. ఏపీలో ఓడరేవుల ఏర్పాటు, కొత్త పరిశ్రమల స్థాపనను మీరూ స్వాగతించి సంతోషించండి. తెలుగు రాష్ట్రాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, దేశంలోనే అగ్రస్థానంలోనే నిలవాలని మేం ఆకాంక్షిస్తాం. కేసీఆర్‌తో కలిసి మేమంతా ఉమ్మడి ఏపీలో ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేశాం. స్నేహితులుగా మెలిగాం. తెలంగాణ సోదరులూ ఆలోచించండి. దయచేసి మమ్మల్ని ద్వేషించకండి. ఏపీ ప్రజలను కూడా మీ కుటుంబసభ్యులుగానే భావించండి. కరవు పరిస్థితులను ఎదుర్కొనే రాయలసీమ ప్రాంతానికి మిగులు జలాలను తరలించేందుకే బనకచర్ల ప్రాజెక్టు చేపడుతున్నాం. ఏడాదికి ఒక పంట పండించుకుంటే రాయలసీమ ప్రజలు కూడా అందరితో పాటు సంతోషంగా ఉంటారు. రాయలసీమ, నెల్లూరు, పల్నాడు ప్రాంతాల్లో 60 టీఎంసీతో అదనంగా 7.42 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చుకునే అవకాశం ఉంది. మరో 20 టీఎంసీతో 2.58 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించుకోవచ్చు. 80 లక్షల మందికి తాగునీటి కోసం 20 టీఎంసీ, పరిశ్రమలకు మరో 20 టీఎంసీ కేటాయించేందుకు ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. గోదావరి జలాలు ఏపీకి తెచ్చి రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ ఇచ్చిన మాటను మరిచిపోతే ఎలా?' అని సోమిరెడ్డి బాధాతప్త హృదయంతో ప్రశ్నించారు. ఏపీ అవసరాలను తెలంగాణ రాజకీయ పార్టీలన్నీ అర్థం చేసుకోవాలని, అన్నదమ్ముల్లాంటి తెలుగు ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించవద్దని సోమిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాన్ని ఛేదించిన ఏపీ పోలీస్

### రూ.41 లక్షలు రికవరీ



అనంతపురం (చైతన్య రథం): అనంతపురం జిల్లాలో తొలిసారిగా సైబర్ క్రైమ్ కేసులో పోలీసులురూ.41 లక్షలు రికవరీ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. రాయదుర్గానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నరసింహప్ప ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెడుతూ లాభాలు పొందేవాడు. ఈ క్రమంలో ఓ నకిలీ ఇన్వెస్ట్మెంట్ యాప్‌లో మొదట రూ.12 లక్షలను పెట్టుబడిగా పెట్టాడు. దీనిపై రోజుల వ్యవధిలోనే రూ.5.50 లక్షల లాభం వచ్చింది. ఆ డబ్బును తీసుకున్న నర్సింహప్ప మళ్లీ ఒకేసారి తన ఖాతాలో ఉన్న రూ.1.74 కోట్లను పెట్టుబడిగా పెట్టాడు. నగదు విత్ డ్రా చేసుకోడానికి యత్నించగా యాప్ పనిచేయలేదు. దీంతో తాను మోసపోయాయని గ్రహించి రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కంబోడియా దేశంలో కీలక సైబర్ నేరగాడు వ్యవస్థను నడిపిస్తున్నాడని అనంతపురం పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారినుంచి రూ.41 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు రికవరీ చేసిన సైబర్ క్రైమ్ ఇది అని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు.

## పరామర్శల పేరుతో దొమ్మీలకు పాల్పడుతున్న జగన్మోహన్‌రెడ్డి

- మద్యం, ఇసుక లావాదేవీల్లో వేల కోట్లు దోచేశారు
- సిట్ పిలిస్తే ఇసుక స్కాంలో ఆధారాలిస్తా
- మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు



కొండపల్లి (చైతన్యరథం): పరామర్శల పేరుతో జగన్మోహన్‌రెడ్డి దొమ్మీలకు పాల్పడుతున్నాడని, మద్యం, ఇసుక కుంభకోణాల్లో వేలాది కోట్ల రూపాయలు దోచేశారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మీడియాతో మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అల్లర్లు, అలజడ్లు సృష్టించి రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చేందుకు అన్ని విధాలుగా కుట్రలు పన్నుతున్నాడని మండిపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి నిజమైన పరామర్శకు వెళ్లడం లేదన్నారు. ఆయన ఒకవేళ నిజంగా పరామర్శించాల్సి వస్తే ఆ కుటుంబాన్ని తన వద్దకు పిలిపించి పరామర్శించవచ్చన్నారు. వేల మందిని తీసుకువచ్చి, వారితో అల్లర్లు సృష్టించి పోలీసులపై దౌర్జన్యాలు చేసి జగన్మోహన్‌రెడ్డి సాధిస్తున్నది ఏముంది..? అని ప్రశ్నించారు. ఏ కారణం వల్ల చనిపోయినప్పటికీ రాజశేఖర్‌రెడ్డి మరణం కారణంగానే చనిపోయారని జగన్మోహన్ రెడ్డి అప్పట్లో ఎంతోమందిని పరామర్శించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి హయంలో కల్తీమద్యం కారణంగా చనిపోయిన వారందరినీ కూడా పరామర్శించాలన్నారు. తన ధనదాహం కారణంగా కల్తీ మద్యం సేవించడం వల్ల దాదాపు లక్ష మందికి పైబలుకు ఏపీలో చనిపోయారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డికి పాప పరిహారం కావాలంటే అతని వల్ల చనిపోయిన లక్ష మంది కుటుంబాలను పరామర్శించి, వారందరికీ పరిహారం ఇవ్వాలన్నారు. అప్పుడే ఆయా కుటుంబాలకు కొంత స్వాంతన చేకూరుతుందన్నారు. మద్యం కుంభకోణంలో దోపిడీ కేవలం రూ.3,500 కోట్ల రూపాయలే కాదు ఇంకా ఎక్కువ ఉంటుందన్నారు. ఇసుక కుంభకోణంలో కూడా ఇంకా ఎక్కువ భయంకరమైన నిజాలు దాగివున్నాయన్నారు. ఇసుక కుంభకోణంపై కూడా విచారణ జరిగే సందర్భంగా తను సిట్ అధికారులకు తగు సాక్ష్యాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దీని గురించి కూడా తనకు వాస్తవాలు తెలుసన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో భారతదేశ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ఇసుక, మద్యం కుంభకోణాలు జరిగాయని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దర్యాప్తు సంస్థలు చట్ట ప్రకారం తగు కఠినమైన చర్యలు చేపట్టి, దోషులందరిని అరెస్టు చేయాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపట్ల బాధ్యతగా ప్రభుత్వం

**ఆర్థిక సమస్యలున్నా సంక్షేమం, అభివృద్ధి అమలు - రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ అమలుకు సిద్ధం - రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి జనార్ధన్ రెడ్డి**

బైరెడ్డిపల్లి, పలమనేరు (చైతన్య రథం): రాష్ట్రాన్ని ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిబద్ధతతో అమలు చేస్తున్నారని రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్నాథ్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాన్ని సూపర్ సక్సెస్ చేస్తూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందుతున్న తీరు ప్రతి నియోజకవర్గంలో ప్రజల వద్దకువెళ్లి వారి సంతృప్తిస్థాయిని తెలుసుకోవాలని సీఎం ఆదేశించారని, ఆమేరకు పర్యటనలో భాగంగా పలమనేరులో పర్యటిస్తున్నట్టు చెప్పారు. ప్రజలను కలిసినప్పుడు కూటమి ప్రభుత్వం పరిపాలన, పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రాన్ని డిజిటల్ హబ్‌గా తయారు చేసి.. ఏపీలో పెట్టుబడుల ఎకో సిస్టంను అభివృద్ధి చేయాలని చూస్తున్నారని మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, గతంలో ఒక బిడ్డకు మాత్రమే వర్తించే పథకాన్ని తల్లికి వందనం పేరిట 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న ప్రతి బిడ్డకూ అమలు చేస్తున్నామన్నారు. మహిళా పక్షపాతి అయిన సీఎం గతంలో ఆడవారి కష్టాలను చూసి దీపం పథకం ద్వారా గ్యాస్‌స్టవ్‌లు, సిలిండర్లు పంపిణీ చేశారని, ప్రస్తుతం దీపం-2 ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చేందుకు ప్రతి నెల రూ.350 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారని, ప్రభుత్వానికి భారమైనప్పటికీ ఆగస్టు 15నుండి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోరే ముఖ్యమంత్రి.. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నారన్నారు. పది ఎకరాల రైతులకు డ్రిప్ 90శాతం అందిస్తున్నామన్నారు. తాగు, సాగునీరు అందిస్తున్నారని, పంటలకు గిట్టుబాటు ధరలు అమలు చేస్తున్నామన్నారు. గతంలో అనేక ఆంక్షలతో అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరలేదని, ప్రస్తుతం అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సింగపూర్ పర్యటన ద్వారా వేల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలను సీఎం చంద్రబాబు రాష్ట్రానికి తీసుకొస్తున్నట్టు వివరించారు. ప్రతి నియోజకవర్గానికి ఒక పారిశ్రామికవాడ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలో సుమారు రూ.76 వేల కోట్ల రూపాయలతో పరిశ్రమల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని, దీని ద్వారా భవిష్యత్తులో యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటినుండి ఒకరికి నైపుణ్యత కల్పించి.. పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దే చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. వేల కోట్ల రూపాయలతో గుంతలు లేని రోడ్లు నిర్మించామన్నారు. పల్లె పండగ వాతావరణంలో 4000 కోట్ల రూపాయలతో గ్రామాలలో సిసి రోడ్లు, అప్రోచ్ రోడ్లు నిర్మించినట్టు మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు.



అంతకుముందు బైరెడ్డిపల్లిలో జరిగిన సమావేశంలో పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న నేపథ్యంలో వాడవాడకు తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంచలంచెలుగా పూర్తి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ముఖ్యమంత్రి పరుగులు పెట్టిస్తున్నారని, ప్రజారంజక పాలన అందిస్తున్నారని అన్నారు. రహదారుల మరమ్మతులో భాగంగా గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టామని, త్వరలో పలమనేరు -క్రిష్ణగిరి నాలుగు లైన్ల రోడ్లు ఏర్పాటుకు అనుమతులు మంజూరు కానున్నాయని అమర్‌నాథ్ రెడ్డి వెల్లడించారు.

## సమర్ధవంతంగా స్పోర్ట్స్ డే నిర్వహించాలి

**ఉన్నతాధికారులతో సమీక్షలో శాప్ చైర్మన్ రవినాయుడు**



విజయవాడ (చైతన్య రథం): ఈనెల 29న నిర్వహించనున్న "నేషనల్ స్పోర్ట్స్ డే"కు సంబంధించి శాప్ అధికార యంత్రాగమంతా సమన్వయంతో సమర్ధవంతంగా పనిచేయాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. శాప్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఉన్నతాధికారులతో శుక్రవారం సమీక్షించారు. స్పోర్ట్స్ డేలో భాగంగా క్రీడాశాఖామంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ఏడాది కూటమి పాలనలో సాధించిన క్రీడా విజయాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. క్రీడాప్రోత్సాహకాల పంపిణీతోపాటు ఏపీలోని జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డిస్ట్రిక్ట్, జోన్, రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీల నిర్వహణకు కసరత్తు చేయాలని సూచించారు. క్రీడాసదుపాయాల కల్పన, ఏర్పాట్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలని, స్పోర్ట్స్ డే విజయవంతానికి ముందస్తు సమాచారంతోపాటు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు ఏ రమణారావు, సంతోష్, ఏఓ ఆర్ వెంకటరమణ నాయక్, టీఎస్ఓ ఎస్‌వి రమణ, ఏడీలు మల్లీశ్వరి, వేణు, ఈఈ సిద్ధయ్య, ఎస్ఓలు కోటేశ్వరరావు, సురేంద్ర, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**స్కేటర్ జెస్సీరాజ్‌కు శాప్ చైర్మన్ అభినందన..**

మంగళగిరికి చెందిన రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్‌ను శాప్ చైర్మన్ రవినాయుడు అభినందించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్‌ను క్రీడాకారిణి జెస్సీరాజ్ తన తల్లిదండ్రులతో కలిసి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణ కొరియాలో గత నెల 24నుంచి 30వరకూ జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్-2025లో రోలర్ స్కేటింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్టు వివరించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని శాప్ చైర్మన్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై నారాయణ స్టడీ

- **సింగపూర్‌లో అల్బా ప్లాంట్‌ను సందర్శించిన మంత్రి**
- **సింగపూర్ పోలీస్ ఫోర్స్ హెడ్‌క్వార్టర్స్‌నూ సందర్శన**
- **అక్కడినుంచి మలేషియా వెళ్లిన మంత్రి నారాయణ**




సింగపూర్ (చైతన్య రథం): అమరావతిని అంతర్జాతీయస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు అమలు చేయాల్సిన విధానాలు, అంశాలపై మంత్రి నారాయణ అధ్యయనం చేస్తున్నారు. గత ఆరు రోజులుగా సింగపూర్‌లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ, వివిధ నిర్మాణాలు, ప్రాజెక్ట్‌లను అధ్యయనం చేయడంతో పాటు పలువురు ప్రముఖులతో భేటీలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం సింగపూర్‌లోని ఆల్బా వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ ప్లాంట్‌లో ఘన వ్యర్థాలను వివిధ రూపాలుగా మార్చనున్నారు. ఇళ్లు, పరిశ్రమలనుంచి సేకరించిన ఘన వ్యర్థాలను అధునాతన టెక్నాలజీతో తయారు చేసిన వాహనాల్లో ప్లాంట్‌కు తరలిస్తారు. ఇక్కడ ప్లాస్టిక్ రీసైక్లింగ్‌తో పాటు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేస్తున్నారు. మిగిలిన ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీగా మారుస్తున్నారు. వ్యర్థాల సేకరణనుంచి వాటిని రీసైక్లింగ్ చేసే వరకూ ఎలాంటి పద్ధతులు అవలంబిస్తున్నారనేది సింగపూర్ అధికారులు మంత్రి నారాయణకు వివరించారు. ఏపీలోనూ ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఓవైపు రోజువారీ వచ్చే చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లకు తరలించడంతో పాటు ఈ-వేస్ట్‌ను కూడా రీసైకిల్ చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సింగపూర్‌లో అనుసరిస్తున్న విధానాలను ఏపీలో కొన్నిచోట్ల అమలుచేస్తే ఎలా ఉంటుందనే దానిపై సింగపూర్ అధికారులతో మంత్రి నారాయణ చర్చించారు.

శుక్రవారం మధ్యాహ్నం సింగపూర్ పోలీస్ ఫోర్స్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు. సింగపూర్‌లో చట్టాల అమలు, శాంతి భద్రతల పరిరక్షణవంటి అంశాలతో పాటు నేరాలను అరికట్టేందుకు ఉపయోగిస్తున్న సాంకేతిక గురించి అక్కడి పోలీస్ ఉన్నతాధికారులు మంత్రి నారాయణకు వివరించారు. అనంతరం సింగపూర్ కాలమానం ప్రకారం రాత్రికి మంత్రి నారాయణ మలేషియా బయలు దేరి వెళ్లారు. మలేషియాలోనూ అర్బన్ డెవలప్‌మెంట్, ట్విన్స్ టవర్స్‌తో పాటు కన్వెన్షన్ సెంటర్లు, రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి అంశాలపై అక్కడి అధికారులతో కలిసి పరిశీలించనున్నారు.

## ఏడేళ్ల తర్వాత ఏపీకి ప్రో కబడ్డీ లీగ్

**29న విశాఖలో 12వ సీజన్ ప్రారంభం: శాప్ చైర్మన్ రవినాయుడు వెల్లడి**

విజయవాడ (చైతన్య రథం): ఏడేళ్ల తర్వాత ఏపీకి ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) తిరిగి రావడం సంతోషదాయకమని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వైజాగ్ వేదికగా పీకేఎల్ 12వ సీజన్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ జట్లమధ్య ఈనెల 29న తొలి మ్యాచ్ ప్రారంభించబోవడం శుభపరిణామమన్నారు. 2018లో ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా జరిగిన 6వ సీజన్‌లో క్రీడాభిమానులు, వీక్షకులు అత్యంత అనుభూతిని పొందారని, విశాఖలో జరగబోయే 12వ సీజన్ కూడా ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో నిర్వహిస్తున్న నిర్వాహకులకు, అసోసియేట్ పార్టనర్స్, స్పాన్సర్లకు అన్ని విధాలా సహకరిస్తామని అనిమిని స్పష్టం చేశారు.

# గ్రామగ్రామాన సుపరిపాలనలో తొలిఅడుగు



పమిడిముక్కలలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



మైలవరం నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



కంకిపాడులో కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తున్న కార్యకర్తలు



యర్రగొండపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు



కొవ్వూరులో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తొలి అడుగు కార్యక్రమం



విజయవాడ నగరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు



అనంతపురంలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పర్యటిస్తున్న టీడీపీ శ్రేణులు



విజయవాడ తూర్పులో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న గద్దె



మైలవరం నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వసంత



నందిగామలో పర్యటిస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వత్సవాయి మండలం కన్నేవీడు మండలంలో టీడీపీ శ్రేణుల ప్రచారం



బొబ్బర్లంక గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



పెదకూరపాడులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



సర్వేపల్లి గిరిజన ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సోమిరెడ్డి



కొవ్వూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



రౌతులపూడి మండలంలో పర్యటిస్తున్న టీడీపీ శ్రేణులు



కొండపల్లి మండలంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీడీపీ నేతలు

## సంక్షేమాభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● సాలూరులో ఇంటింటి ప్రచారం చేపట్టిన మంత్రి గుమ్మిడి**



సాలూరు (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం రాకతో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. బుధవారం సాలూరు మండలం, బూర్జి వలస గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. "ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని అన్నారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆమదాల పరమేష్, సీనియర్ నాయకులు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం

**● తొలిఅడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో కోటిపాం, గుమడ, సీతామాంబపురం గ్రామాల్లో బుధవారం నాడు జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నయవంచనకు నిలువెత్తు సాక్ష్యం వైసీపీ

**● మండిపడ్డ టీడీపీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్**



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలన నయవంచనకు నిలువెత్తు సాక్ష్యమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ వ్యాఖ్యానించారు. వైసీపీ పాలకులు అధికారాన్ని అడ్డంపెట్టుకొని రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. వైసీపీ కమీషన్ల పిచ్చికి, దౌర్జన్యానికి భయపడి రాష్ట్రంలో పరిశ్రమాధిపతులు పరారయ్యారన్నారు. దీంతో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయన్నారు. జగన్‌కు పాలన చేతగాక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. నీటి వనరులకు సరైన ప్రణాళిక లేక రైతులను నష్టాలపాలు చేసారన్నారు. ఇసుక పాలసీని తెచ్చి భవన నిర్మాణకార్మికుల పొట్టకొట్టారన్నారు. వైసీపీ నేతలు ఇసుకను దోపిడీ చేసి కోట్లు కొల్లగొట్టారన్నారు. మద్య నిషేధమని చెప్పి జగన్‌రెడ్డి సొంత బ్రాండ్‌ను ప్రభుత్వమే అమ్మేలా చేసి కోట్లు దండు కున్నారని మండిపడ్డారు. నాసిరకం మద్యం విక్రయించి వేలాది మంది ప్రాణాలు తీశారని, ఆ పాపం నేడు పండిందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా వేల కోట్ల రూపాయాలు ముడుపులు జగన్‌కు అందాయనే విషయం నేడు బయటపడిందన్నారు. మద్యం కేసులో జగన్ జైలుకుపోవడం ఖాయమన్నారు. ఐదేళ్ల పాలనలో సంక్షేమం పేరుతో దోచుకున్న జగన్... సామాజిక పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ.3 వేలు చేయడానికి ఐదేళ్లు పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచి రూ.4 వేలు పెన్షన్ అందించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు.

# ఆసుపత్రి నిర్వహణలో మరింత మార్పు తీసుకువస్తా

**● నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రికి ఆధునిక అంబులెన్స్‌ను అందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**




నర్సీపట్నం (చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రికి ఎన్టీపీసీ అందించిన ఆధునిక అంబులెన్స్‌ను మంగళవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించగా, స్పీకర్ ప్రసంగిస్తూ ఆసుపత్రిలో గతంలో కంటే ఇప్పుడు 80 శాతం మెరుగుదల కనిపిస్తోందని, మిగిలిన 20 శాతం కూడా పూర్తిగా మెరుగుపరిచి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్లీనింగ్ పట్ల తృప్తికరత లేకపోవడం గమనించామన్నారు. అయితే మిగిలిన అంశాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. హాస్పిటల్‌కి కావలసిన అవసరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో 16 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా, విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోవడంపై విమర్శలు వస్తున్నాయని, ఈ విషయంలో మార్పు తేవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వాహనాలు మిస్ కావడమే కొంతవరకు భద్రతా లోపాలకు కారణంగా పేర్కొన్నారు. ఇకపై నిర్వహించే రివ్యూ సమావేశాల్లో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు. వేడినీటి సౌకర్యం, సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చికిత్సకు అవసరమైన అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా వీటిని అందుబాటులోకి తేనున్నామని స్పష్టం చేశారు. సంక్రాంతి నాటికి ఆసుపత్రి భవనాల మరమ్మతులు పూర్తి చేసి, రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డులు రావాలంటే వైద్యులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతుగా అన్ని విధాలుగా కృషి చేస్తాను," అని స్పీకర్ పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన



నెల్లిమర్ల (చైతన్యరథం): రాష్ట్రంతో కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. కొండవెలగాడ గ్రామంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్‌తో కలిసి ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

# జర్నలిస్టులు ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలి

**●మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు**



గొల్లపూడి (చైతన్యరథం): జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వ్యాఖ్యానించారు. గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ... సీనియర్ పాత్రికేయులకు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్‌లో పెద్దపీట వేయడం శుభపరిణామమన్నారు. జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుని కార్యవర్గ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎం.నాగేశ్వరరావు, నూతన అధ్యక్షుడు పి.గిరి కుమార్, కార్యదర్శి బి.డేవిడ్ రాజు, కోశాధికారి పి.రాంబాబు, ఉపాధ్యక్షుడు ఎన్.సురేష్ గారులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.కె.బాషా, పాల్గొన్నారు.

# వడ్రంగి కార్మికులకు అండగా ఉంటా.. ఆదుకుంటా..

**●ఏ సమస్య వచ్చినా నేరుగా నాకు ఫోన్ చేయండి : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

అమలాపురం (చైతన్యరథం): రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని, అలాగే వడ్రంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్(వడ్రంగి)అసోసియేషన్ 8వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవసభ అమలాపురం వాసర్ల గార్డెన్స్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... వడ్రంగి మేస్త్రిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఏ కార్మికుడికి కష్టం వచ్చినా నేరుగా తనకు ఫోన్ చేయవచ్చని నిండు సభలోనే తన ఫోన్ నెంబర్ను కార్మికులకు ఇచ్చారు. వడ్రంగి పని చక్కటి వృత్తి నైపుణ్యంతో కూడుకున్నదని, పనికి తగిన వేతనం, వారి జీవన విధానం మెరుగు పడేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలలనుండి, ఆయా జిల్లాల,మండలాల అధ్యక్షులు హాజరై నూతన అధ్యక్షుడి, కమిటీ కార్యవర్గ సబ్యులును ఎన్నుకొని ప్రమాణస్వీకరాలు చేశారు. రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాటికొండ రంగబాబు, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు గణాల సత్యసాయి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ దృష్టికి వడ్రంగి కార్మికులు, మేస్త్రులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సుభాష్ ప్రభుత్వ పరంగా కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వడ్రంగి మేస్త్రుల అసోసియేషన్ కు ఉమ్మడి జిల్లాలో భవనం ఉండేదని, కోనసీమ జిల్లాలో కూడా కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని కోరటంతో వడ్రంగి అసోసియేషన్ బిల్డింగ్ మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కార్మికుల విజ్ఞప్తి మేరకు వడ్రంగులకు ప్రత్యేక కార్పొరేషన్ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.



# రైతులు వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు అందిపుచ్చుకోవాలి

**●ఆధునిక యంత్రాలతో వ్యవసాయం లాభసాటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్‌లో గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ కిసాన్ డ్రోన్ సిహెచ్‌సి రైతు గ్రూపుకు డ్రోన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు మల్లేపల్లి గ్రామానికి చెందినశ్రీరామ కిసాన్ సిహెచ్ సి రైతు గ్రూపు అందించామని అన్నదాతలను ప్రోత్సహించడానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, మండల అధికారి రెడ్ల శ్రీరామ్ మాట్లాడుతూ గండేపల్లి మండలంలో ఇప్పటికే రెండు డ్రోన్లు అందించామని ఇంకా 3 అందుబాటులోకి వస్తున్నాయని ఆసక్తి గల రైతులు మమ్మల్ని సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం: యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఎన్నికల హామీల అమలులో భాగంగా వచ్చే నెల రెండో వారం నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం, పి.నైనవరం గ్రామాల్లో బుధవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ ముందుకు సాగిన ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతా ఉచితంగా తిరిగే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పారిశ్రామికంగా గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందంజలో ఉందని తద్వారా నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. మరో రెండేళ్లలో మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయి పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని చెప్పారు. నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఏడు పదుల వయసులోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని నియోజవర్గ ప్రజలందరూ తన సహకరించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డల్ల చిన్న రామారావు, క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబురావు, అంబాపురం గ్రామ సర్పంచి గండికోట సీతయ్య, అంబాపురం గ్రామ టీడీపీ అధ్యక్షులు మండల రాజేష్ బాబు, నయనవరం గ్రామ టీడీపీ అధ్యక్షులు బెజవాడ రామకృష్ణ, చప్పిడి రమేష్, బొనిగే వెంకటేశ్వరరావు, మోతుకూరి వీరబాబు, తడిబోయిన శ్రీనివాసరావు, ఇందుర్తి ఆంజనేయులు, టీడీపీ నాయకులు గొడ్డల్ల సత్యనారాయణ, సొంగ పుష్పనాదం, బూడుసు మంగమ్మ, పగడాల సాంబశివరావు, కుంభ నాగేశ్వరరావు, పేట్ల అంకమయ్య, పెంద్ర తిరుపతయ్య, టీడీపీ సీనియర్ నాయకులు గూడవల్లి నరసింహారావు, నెక్కంటి శ్రీదేవి, నూతి రామకృష్ణ, దాసరి మహేష్, నభి గాని కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తాం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలను పరిపుష్టించేలా కోట్లాది రూపాయల నిధులతో గుడివాడలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాము వివరించారు. నిర్లక్ష్యానికి తావులేకుండా విద్యుత్ సంస్థలపై స్పందించాలంటూ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రజలకు మంచి చేయడమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గుడివాడలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. గుడివాడ టిడ్కో కాలనీ నుండి గుడ్లవల్లేరు మండలం కౌతవరం సబ్ స్టేషన్ వరకు 13 కిలోమీటర్ల మేర రూ. 2.20 కోట్లతో 33కె.వి నూతన విద్యుత్ లైన్ నిర్మాణం పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. నందివాడ మండలంలో ప్రత్యేక పరిస్థితుల వల్ల అక్కడి గ్రామాల్లో అధికంగా విద్యుత్ సమస్యలు అధికంగానెలకొన్నాయన్నారు. అక్కడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కోటి 40 లక్షల నిధులతో నూతన విద్యుత్ లైన్లు వేస్తున్నట్లు తెలిపారు. ఆ పనులు ఇప్పటికే 80% పూర్తయి అయ్యాయని తెలిపారు. ప్రజల విద్యుత్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని 56 లక్షల నిధులతో గుడివాడ పట్టణంలో ఐదు, నందివాడ మండలం లక్ష్మీనరసింహ పురంలో ఒక హెవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

## మంగళగిరి పట్టణంలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 24వ వార్డుకు చెందిన నల్లమోలు శివనాగేశ్వరమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 31,278 విలువైన చెక్కును, టిప్పర్లబజార్‌కు చెందిన భవాని సరస్వతికి రూ. 1,23,478 విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసా పద్మ, షేక్ రియాజ్, గంజి చంద్రశేఖర్, గుంటి నాగరాజు, ఊట్ల శ్రీమన్నారాయణ, మున్నంగి శివ శేషగిరిరావు, ఆకురాతి నాగేంద్ర, షేక్ నజీర్, షేక్ అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో షిల్ట్ తొలగింపు పనులు

●ప్రారంభించిన నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న బాబు జగజీవన్‌రామ్ బిల్డింగ్ వద్ద రూ.15 లక్షల వ్యయంతో కాలువ (షిల్ట్) పూడికతీత పనులకు నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం శంకుస్థాపన చేశారు. నందిగామ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ కాలువ పూడికతీత పనులు కీలకమైనవని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. "పట్టణంలో శుభ్రత, పరిశుభ్రతను మెరుగుపరచడంతోపాటు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను తగ్గించేందుకు ఈ పనులు దోహదపడతాయన్నారు. ప్రజల సౌకర్యం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే, నందిగామలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడడంతోపాటు, పట్టణం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారతుందన్నారు. రూ.15 లక్షలు ఆర్థిక శాఖ (ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్) ద్వారా మంజూరు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, స్థానిక కూటమి నేతలు, అధికారులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పామాయిల్, ఉద్యానపంటలతో రెట్టింపు ఆదాయం

●మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో పామాయిల్, ఉద్యాన పంటలతో రెట్టింపు ఆదాయాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రతి ఎకరాకు రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు ఆదాయంతో మెరుగైన గిట్టుబాటు ధరలు ఇచ్చే పామాయిల్ సాగుని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. ఈ పంటలో చిన్న రైతులకు రూ.57వేల సాయం అందుతుందని, 90శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ సామాగ్రి ఇస్తున్నారని, మొక్కలు ఉచితంగా అందిస్తున్నారని, ఎరువులు వేసేందుకు, గుంతలు తీసేందుకు కూడా ప్రభుత్వమే డబ్బులు ఇస్తోందన్నారు. వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, ముప్పాళ్లలో మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాం, రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధికారులు పామాయిల్ సాగు పద్ధతు లు, తెగుళ్ల నివారణ, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం జీవీ మాట్లాడుతూ పామాయిల్ తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి అందిస్తుందని తెలిపారు. వరిసాగుతో ఆదాయం తక్కువ ఉంటున్న నేపథ్యంలో రైతుల తలసరి ఆదాయం పెంచేందుకు పామాయిల్, ఉద్యానపంటల సాగు ఎంతో అవసరమన్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో పామాయిల్ అత్యధికంగా సాగు అవుతోందన్న ఆయన పల్నాడు జిల్లా కూడా ఆ జాబితాలో ముందు వరసలో నిలవాలని ఆకాంక్షించారు. దేశంలో అత్యధికంగా పామాయిల్ ఎగుమతి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్న జీవీ... పల్నాడు ప్రాంతంలోనూ పామాయిల్ సాగుకు ఎంతో అనుకూలమైన నేలలు ఉన్నట్లు తెలిపారు ఈపూరు మండలం మొత్తం వాటిని ప్రోత్సహిస్తామన్నారు. పామాయిల్ సాగుకు ముందుకు వచ్చిన రైతులు అందరికీ అభినందనలు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం చంద్రబాబుతోనే...**

ఈ సందర్భంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ యాత్ర ఎంతో విజయవంతమైందన్న జీవీ ఆ ఒప్పందాల ద్వారా అమరావతి, విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో పెద్దఎత్తున పరిశ్రమలు, వేలాదిమందికి ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రతిష్ఠ, ప్రజల ఆదాయం, పరిశ్రమలు అన్నీ కూల్చడం తప్ప ఇలా నిలబెట్టడం సాధ్యం కాలేదని ఎద్దేవా చేశారు . ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి బలంగా నిలబెట్టాలన్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలకు దేశ విదేశాల నుంచి మద్దతు లభిస్తోందని, సింగపూర్ పర్యటన సానుకూల ఫలితాలే అందుకు నిదర్శనమన్నారు. సులభతర వాణిజ్యంలో జగన్ రాష్ట్రాన్ని 19వ స్థానానికి పడేస్తే చంద్రబాబు 4వ స్థానానికి తీసుకుని వచ్చారని, ఆ కృషి, నమ్మకాన్ని గుర్తిస్తూనే వివిధ కంపెనీలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఏపీ బ్రాండ్ బిల్డింగ్‌కు ఇది ఆరంభం మాత్రమే అన్న జీవీ భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు, పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ నంబర్-1గా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

● పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులు సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం వివిధ ప్రైవేట్, కళాశాల యాజమాన్యంతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన క్యాంపు కార్యాలయంలో పీ-4 గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... దేశంలో ఏంతో మంది పాలకులు మారిన కూడా పేదరికాన్ని పూర్తి స్థాయిలో నిర్మూలించలేకపోయారని, పేదరికం లేని సమాజము వలన అసమానతలు తగ్గుతాయని, చంద్రబాబు భావించి పీ – 4 అనే కార్యక్రమానికి నాంది పలికారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. దీని కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, సమాజంలో మార్పు తీసుకొచ్చే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని, అటువంటి వ్యక్తులు ముందుకు వస్తే, మార్పు ఖాయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక బ్రహ్మాండమైన ఆలోచనతో ముందుకు వచ్చారని, రాష్ట్రంలో పేదరికం నిర్మూలించి, ప్రతి ఒక్కరిని ఆర్థికముగా బలోపేతం చేయాలని లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇప్పటికే అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి పీ – 4 లక్ష్యాలను వివరించామని, చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని, ఉపాధ్యాయులుగా మీరు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, మీ పాఠశాలల, కళాశాలకు వచ్చే బంగారు కుటుంబాల విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థికంగా సహాయం, విద్యాపరంగా సహాయం అందించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

## ప్రజల కోసం.. ప్రజల వెంట టీడీపీ ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు అంటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే నసీర్ కు అన్ని ప్రాంతాల నుంచి బ్రహ్మరథం పడుతున్నారు. గత ఐదేళ్లలో రోడ్లు లేక, నీళ్లు రాక, కాలువలు పూడికలు తీయక అవస్థలు పడిన ప్రజలకు.. కేవలం ఏడాది కాలంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆహ్వానిస్తున్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్‌తో కలిసి గుంటూరులోని ఏడో డివిజన్‌లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తొలుత స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎల్లప్పుడూ ప్రజల వెంట నడిచే నాయకుడు మరోసారి పండుగలా కదిలి రావడంతో ఆ ప్రాంత ప్రజలు పులకించిపోయారు. అక్కా.. బాగున్నారా? నీళ్లు సమయానికి వస్తున్నాయా? తల్లికి వందనం డబ్బులు పడ్డాయా? అంటూ ఎమ్మెల్యే నసీర్ ఆప్యాయంగా పలకరించారు. ఆ ప్రాంతంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లిదండ్రులు తమకు కూడా పథకం అందిందని, పిల్లలను సంతోషంగా పాఠశాలలకు పంపిస్తున్నామని తెలిపారు. ఏడాది నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నామని, దీంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కాలనీల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 200 మందికి రూ.3.50 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని వెల్లడించారు.



# సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

**జిల్లా మంత్రులు గొట్టిపాటి, డోలా దర్శి టీడీపీ ఇన్చార్జి లక్ష్మి పిలుపు, ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్**

దర్శి, (చైతన్యరథం): అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవానికి దర్శికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మంత్రులు డోలా, గొట్టిపాటి కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం గ్రామంలో రైతుల ఎకౌంట్లో నగదు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతాంగం తరలిరావాలని మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు తదితరులు శుక్రవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. కలెక్టర్ అన్సారియా, జిల్లా ఎస్పీ దామోదర్‌తోజిల్లా మంత్రులు డోలా, రవికుమార్, గొట్టిపాటి లక్ష్మి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వం రైతుల కోసం రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం అందుకే ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని శనివారం దర్శిలో ముఖ్యమంత్రి ప్రారంభించడం మరోసారి రైతుల పక్షపాత ప్రభుత్వంగా రుజువయిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేశారన్నారు. నేడు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బర్లి, మిర్చి రైతులను ఆదుకోవడం, దాన్యం బకాయిలు విడుదల చేయడం సకాలంలో సాగునీరు అందించడం, రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం చేసిన కృషి గుర్తుండి పోతుందన్నారు. నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన రైతుల పథకం అమలు ఇక్కడనుండి ప్రారంభమవడం ఎంతో గర్వంగా చెప్పవచ్చున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులు పార్టీ నాయకులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దర్శి అభివృద్ధిలో చంద్రబాబు పర్యటన మరో మైలురాయిగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రైతుల సంక్షేమ పథకమైన రైతుల భరోసా పథకమైన అన్నదాత సుఖీభవ దర్శిలో ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.







# ప్రజల ఆశీర్వాదమే కూటమి ప్రభుత్వానికి బలం

**ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పెన్షన్ల పంపిణీ**

ఆత్మకూరు, (చైతన్యరథం): ప్రజల ఆశీర్వాదమే కూటమి ప్రభుత్వానికి బలమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపంలోని 20వ వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమయింది. స్థానిక లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తూ, గడప గడపకూ వెళ్లి ఆత్మీయంగా పలకరిస్తూ పర్యటన సాగించారు. ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల పెన్షన్ లు, వాటి అమలు విధానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. వృద్ధులు, దివ్యాంగులు, వికలాంగులు, నిరుపేదలకు భరోసా కలిగించేలా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



లింగసముద్రం మండలంలో పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

# పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

చీరాల, (చైతన్యరథం): నియెజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ నిరాటంకంగా సాగుతోంది. చీరాల మండలం దేవాంగపురి అయోధ్యనగర్‌లో అధికారులు, సిబ్బందితో కలిసి చీరాల ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొండయ్య లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛను అందించారు. గ్రామంలోని ప్రతి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్ళారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో సచివాలయం 2 నెహ్రూ బొమ్మ ప్రాంతంలో, చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు గణపతి టవర్స్ సమీపంలోని పలువురు లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ పేదరికం లేని సమాజమే కుటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంపద సృష్టించి, పేదలకు పంచుతామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేసినట్లు అబద్ధాలతో కాలం గడపబోమన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజ స్థాపనకు కూటమి సర్కార్ పీ4 కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కొండయ్య నిప్పులు చెరిగారు. జగన్ అండ్ కో రాష్ట్రంలో డెవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారన్నారు. మద్యంపానం నిషేధిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ అదే మద్యంపాలసీలో వేలకోట్ల అవినీతికి తెరలేపి ప్రజాధనాన్ని లూటీ చేసిందన్నారు. లిక్కర్ స్కాంలో నేతలతో పాటుగా అందుకు సహకరించిన అధికారులు కూడా జైళ్ల పాలవుతున్నారన్నారు. ఎవరైనా వచ్చి ఏమిచ్చారని అడిగితే ప్రజలు, లబ్ధిదారులు కూటమి అందిస్తున్న సంక్షేమ ఫలాల గూర్చి ధైర్యంగా చెప్పి నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, కూటమి నాయకులు అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సొంత నిధుల నుండి వృద్ధుడికి పెన్షన్

**2వ నెల పింఛన్‌అందచేసిన టీడీపీ నాయకులు**

గిద్దలూరు, (చైతన్యరథం): 2వ వార్డులోని నరసింహస్వామి మెట్ల సమీపంలో నివాసముంటున్న మోడీ గారి పుల్లయ్య కు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు 2వ నెల పెన్షన్ రూ. 4వేలు శుక్రవారం ఉదయం వారి ఇంటి వద్దకు వెళ్లి స్థానిక వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, స్థానిక నాయకులు అందచేశారు. ప్రభుత్వం నుండి తనకు పెన్షన్ వచ్చేంతవరకు ఎమ్మెల్యే తన సొంత నిధుల నుండి పెన్షన్ అందజేస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు గత నెల నుండి పెన్షన్ అందచేస్తున్నట్లు స్థానిక కౌన్సిలర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వలసాని వెంకటేశ్వర్లు, అంకయ్య, దూదేకుల దస్తగిరి, బొర్రా రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు.



# తప్పు చేసిన వాళ్లందరికీ జైలు జీవితం తప్పదు

**వైసీపీ నేతలపై నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజం**

నెల్లూరు, (చైతన్యరథం): గత ప్రభుత్వంలో తప్పు చేసిన ప్రతి ఒక్కరికి వెన్నులో వణుకు పుడుతుందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరూ జైలుకి వెళ్లడం ఖాయం అన్నారు. త్వరలో జగన్మోహన్ రెడ్డికీ కూడా జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలో కూరగాయలు పంచితే కూడా తమపై అక్రమ కేసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు సిటీ కావలి కందుకూరు ప్రాంతాలలో తనపై 64 అక్రమ కేసులు పెట్టారని కోటంరెడ్డి మండిపడ్డారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన జగన్ పర్యటన పై ఆగ్రహం వ్యక్తం చేశారు. యే ముఖం పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి జిల్లాకు వచ్చారని ప్రశ్నించారు. మైనింగ్ నువ్వు దోచుకుని జైల్లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడం సిగ్గుచేటన్నారు. దోచుకోవడం, దాచుకోవడం, జైలుకు వెళ్లడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. తల్లిని చెల్లిని వదిలేసిన జగన్మోహన్ రెడ్డికి మహిళల మీద గౌరవం లేదన్నారు. మహిళలంటే గౌరవం ఉంటే ప్రశాంతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన క్షణంలోనే ప్రసన్నపై చర్యలు తీసుకునే వారని వ్యాఖ్యానించారు. నోటికొచ్చినట్లు మాట్లాడే ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శించేందుకు జిల్లాకు రావడం దారుణం అన్నారు. జిల్లాలోని వైసీపీ నేతలు గత ప్రభుత్వంలో ఇష్టమొచ్చినట్లు దోచుకున్నారని.. చివరికి కరోనా సమయంలో ఇంజక్షన్లు సైతం అమ్ముకున్నారని కోటంరెడ్డి మండిపడ్డారు. జగన్ కూడా త్వరలో లిక్కర్ స్కాం లో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, ప్రశాంత్, కొవ్వారపు బాలాజీ, జహీర్, మొయినిద్దీన్,మహేంద్ర రెడ్డి, అంచరి శ్రీనివాసులు నాయుడు, ఆకుల హనుమంతు, తంబి సుజన్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పండగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

**పాల్గొన్న ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేశ్ కుమార్**

నెల్లూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో రాష్ట్రంలోనే 1,09,155 జిల్లాలో 5489 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేశారని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావుతో కలిసి 47వ డివిజన్‌లో డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్‌కుమార్, అధ్యక్షులు కల్వకుంట భాస్కర్ ఆధ్వర్యంలో పెన్షన్లు అందజేశారు. క్లస్టర్, బూత్ ఇన్చార్జులు సచివాలయ సిబ్బందితో వెళ్లారని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మదనంభేటీ మునిశేఖర్ , బూత్ ఇంచార్జీలు షేక్ ఫిరోజ్, అలేఖ్య, విరమల్లు చంద్ర, కంచి రాధాకృష్ణ, కల్వకుంట సుధాకర్, రంగన్న లోకేష్‌మధు చిలక పాటీ, కంచి కృష్ణ, కంచి కిరణ్ మునికుమార్, సునీల్ సింగ్ గౌడ్, మహిళా టీం పూజారి సారిక, మంజుల, కొత్తూరు శ్వేత, విజయలక్ష్మి, షేక్ రబియా, పట్నం కవిత, బెల్లంకొండ తులసి, సుహాసిని, గుంజి రత్నమ్మ, కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ధర్మవరం సాధనకు కృషి



**ప్రజా సమస్యల పరిష్కారంలో పరిటాల శ్రీరామ్ చొరవ అభినందనీయం: మంత్రి సత్యకుమార్ యాదవ్ కితాబు**

ధర్మవరం, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారంలో పరిటాల శ్రీరామ్ చూపుతున్న చొరవ అభినందనీయమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని 35వ డివిజన్ లో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మంత్రితో పాటు శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు ప్రజల సమస్యల్ని ఓపిగ్గా విన్నారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులను, సిబ్బందిని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. ఉన్నతాధికారులతో ఫోన్?లో మాట్లాడి ప్రజల సమస్యలను వారికి వివరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ప్రజల సమస్యలను వేగంగా, జవాబుదారీతనంతో పరిష్కరించేందుకు మా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టిన పరిటాల శ్రీరామ్ ను అభినందించారు. అనంతరం పట్టణంలోని కాలేజీ సర్కిల్ వద్ద మన ధర్మవరం గార్డెన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. దాతలు రాఘవ, సాయిలు దీని నిర్మాణంలో కీలకంగా ఉన్నారు. మన ధర్మవరం-సిల్క్ సిటీ అనే బోర్డుతో పాటు లవ్ అండ్ లెట్ అజ్ కీప్ ఇట్ క్లీన్ అనే సెల్ఫీ పాయింట్‌ను నిర్మించారు. అన్ని వయసుల వారికి అనువుగా ఉండేలా వాకింగ్ ట్రాక్స్, సీటింగ్, మొక్కల పెంపకం వంటి వాటితో డిజైన్ చేశారు. ధర్మవరం ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఈ గార్డెన్‌ను నిర్మించామని ఈ సందర్భంగా సత్యకుమార్ అన్నారు. ఇప్పటికే 7.5కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. మురుగు కాల్వల నిర్మాణం, డీసిల్టింగ్ వంటి వాటితో పాటు కొత్తగా మున్సిపాల్టీకి 39ట్రాక్టర్లను సమకూర్చినట్టు చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా అమృత్ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. పట్టణాన్ని సుందరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధర్మవరం విశిష్టత తెలపడంతో పాటు పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మారుస్తామన్నారు. శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో కాల్వల్లో మురుగు పేరుకుపోవడం, చెత్త ఎక్కడ చూసినా కనిపించడం వంటి పరిస్థితులు ఉండేవన్నారు. ఇప్పుడు నూతన డ్రైనేజీలు, పాత డ్రైన్ల మరమ్మతులు చేపట్టారన్నారు. ధర్మవరంలో కాలుష్యాన్ని తగ్గించి.. ప్రజలకు ఆక్సిజన్ ఎక్కువగా అందేలా చూస్తున్నామన్నారు. గతంలో ఎవరైనా ధర్మవరానికి వస్తే రేషం మగ్గాలు, పట్టుచీరల వాసన ఎంతో అహ్లాదాన్ని పంచేదని.. ఇప్పుడు దీనికి అదనంగా మంచి ఆక్సిజన్ కూడా స్వచ్ఛమైన వాతావరణం ఉండేలా చూస్తున్నట్లు చెప్పారు. కాల్ మనీ వేధింపులపై ఈ ప్రభుత్వం కచ్చితంగా చర్యలు తీసుకుంటుందన్నారు. జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పట్టణాన్ని అధ్వాన్నంగా మార్చారన్నారు. ఇప్పుడు మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో పరిస్థితులు మెరుగుపడుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రీరామ్ చేపట్టిన కార్యక్రమం అభినందనీయమన్నారు. ధర్మవరం రౌడీయిజానికి, దౌర్జన్యాలకు తావు లేదని ఇక్కడ శాంతియుత వాతావరణం ఉంటుందని స్పష్టం చేశారు.

## తోపుదుర్తికి సింహస్వప్నంగా మారిన పరిటాల

**మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై ఎమ్మెల్యే సునీత ఆగ్రహం, జైలుకెళ్లే వేళయింది... సర్దుకుని సిద్ధం కావాలని జగన్‌కు సూచన**

రాప్తాడు, (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి పరిటాల రవి అనే పేరు నిద్రలో కూడా గుర్తుకొచ్చి ఉలిక్కిపడి లేస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో ఆమె ఇవాళ ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. స్థానిక రామాలయం వీధిలో ఇంటింటికీ వెళుతూ లబ్ధిదారులను నేరుగా కలిసి పాత పెన్షన్లతో పాటు కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేశారు. ప్రతినెల 1వ తేదీ సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఒకటవ తేదీ ఇంటి తలుపుతట్టి ఇస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి నెల 42 వేల మందికి సుమారు 19 కోట్ల రూపాయలతో పింఛన్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పుడు కొత్తగా 631 పింఛన్లు మంజూరయ్యాయని.. వీటికి అదనంగా 25 లక్షల 20 వేలు రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ పెద్ద కొడుకులా ఆదుకుంటున్నారని లబ్ధిదారులు చెబుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. ప్రకాష్ ఏ సమావేశం నిర్వహించిన పరిటాల రవి పేరు లేకుండా ఉండదన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులకు పరిటాల రవి నిద్రలో కూడా గుర్తుకొచ్చి వణుకు పుట్టిస్తున్నారన్నారు. ఆయన చనిపోయి 20ఏళ్లు అయినా వారికి ఆ భయం పోలేదన్నారు. ఐదేళ్లపాటు నియోజకవర్గంలో యధేచ్ఛగా, దోపిడీలు, దౌర్జన్యాలు చేసిన తోపు సోదరులు ఇప్పుడు కనిపించకుండా పోయారన్నారు. చిన్న కేసు నమోదైతేనే పారిపోయే ప్రకాష్ రెడ్డి... నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తలను రెచ్చగొట్టి వెళ్తున్నారన్నారు. ఐదేళ్లలో మీరు చేసిన దౌర్జన్యాలు ఏంటో ప్రజలందరికీ తెలుసునన్నారు. పరిటాల రవి హత్యలు చేశారని నిత్యం ప్రచారం చేసే నువ్వు.. గత ఐదేళ్లలో అధికారం ఉండి కూడా ఎందుకు విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చలేదని నిలదీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబును బాయిలో దూకమనడం కాదని... జగన్ రెడ్డి నీరు లేని బావిలో పడ్డా ఆయన చేసిన పాపాలు పోవన్నారు. నువ్వు కూడా సూట్ కేస్ సిద్ధం చేసుకోవాలని.. త్వరలోనే జైలు బాట తప్పదని పరిటాల సునీత హెచ్చరించారు.



## పేద కుటుంబాలకు పెద్ద కొడుకు చంద్రబాబు

**ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె వెల్లడి**

పుట్టపర్తి, (చైతన్యరథం): ప్రతి పేద మోహంలో చిరునవ్వులు చిందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లో శుక్రవారం వితంతువులకు మంజూరైన 68 నూతన పింఛన్లను 2,72,000 లబ్ధిదారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా నగదును అందజేశారు. గత కొన్ని ఏళ్లుగా భర్తను కోల్పోయి ఒంటరిగా ఉంటున్న వితంతు మహిళలను ఆదుకోవాలని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆగస్టు ఒకటి నుంచి అందించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడి కుటుంబానికి చంద్రబాబు పెద్ద కొడుకుగా అండగా ఉంటారని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని 77 సచివాలయ పరిధిలో నూతనంగా 678 పెన్షన్లు మంజూరయ్యాయని వీటికి రూ.2,71,4000 లు లబ్ధిదారులకు గ్రామ సచివాలయ ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక కూటమి పార్టీల కార్యకర్తలు ద్వారా వీటిని అందజేసినట్లు తెలిపారు. అంతే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతినెల 41 77 1 మంది పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు చేసి సుమారు రూ.18, 78,00500 ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేస్తున్నట్లు మాజీ మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి నెల ఒకటో తారీఖున 65 లక్షల కుటుంబాలకు రూ. 5 వేల కోట్లకు పైగా పింఛన్ల ద్వారా పేద కుటుంబాలకు నగదును దేశంలో ఇంత భారీ స్థాయిలో నగదు సూర్యాస్తమయం లోపు పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో 378 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా బీటెక్ రవి సతీమణి నామినేషన్

**కార్యక్రమంలో పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి**

కడప, (చైతన్యరథం): జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బి టెక్ రవి) సతీమణి మారెడ్డి లత జడ్పీటీసీ అభ్యర్థిగా కడప నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై, అభ్యర్థిని అభినందించి పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలి

**పెన్షన్ పంపిణీలో ఎమ్మెల్యే దగుమాటి**

కావలి, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కావలి పట్టణం 18వ వార్డు బాలకృష్ణారెడ్డి నగర్ లో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వితంతు పింఛన్లు అందజేశారు. అనంతరం పించనుదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం పింఛన్లను పెద్దమొత్తంలో పెంచి అండగా నిలిచిందని అన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని అయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీలకు, కులాలకతీతంగా వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు, తల సేమియా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పదివేల రూపాయలు, సంపూర్ణ వికలాంగులకు 15వేల రూపాయలు పెన్షన్లు ప్రతి నెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అధికారులు ప్రజాప్రతినిధులు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా అమలు చేస్తు న్నారని అన్నారు. కావలి నియోజకవర్గంలో కొత్తగా 666 మందికి వితంతు పెన్షన్లు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భర్తలు చనిపోయిన తర్వాత భార్యలకు ఆర్థికంగా అండగా ఉండటం ప్రభుత్వ బాధ్యత అంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు వితంతు పెన్షన్లు అందజేసి వారి కుటుంబాల్లో సంతోషాలు నింపారని అన్నారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని తెలిపారు. పేద ప్రజలకు కొత్త కాలనీలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 666 మందికి పెన్షన్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమునిసిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఈ సాయిరామ్, టీడీపీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, శానం హరి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రమూకలకు సిందూర్ సెగ

### పహల్గాం తరువాత భారీ ఆపరేషన్లు - జమ్మూ కశ్మీర్‌లో జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు



పహల్గాం దాడి తర్వాత భద్రతా బలగాలు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నాయి. వరుస ఆపరేషన్లలో ఉగ్రవాదులను మట్టుపెడుతున్నాయి. ఆ దాడి జరిగి 100 రోజులు కాగా ఇప్పటివరకు 12 మంది ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. వారిలో ఆరుగురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మిగిలిన ఆరుగురికి కూడా జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడులతో సంబంధం ఉందని పేర్కొన్నాయి. ఏప్రిల్ 22న సహల్గాం ఉగ్రదాడి జరిగింది. దానికి భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌తో దీటుగా బదులిచ్చింది. అది మే 7న ప్రారంభమైంది. ఉగ్రవాదులను జల్లెడ పట్టేందుకు పలు ఆపరేషన్లను నిర్వహించింది. వాటిలో మహాదేవ్ ఎంత కీలకమైందో తెలిసిందే. ఆ ఆపరేషన్లోనే పహల్గాం ఘటన బాధ్యులు హతమయ్యారని కేంద్రం ప్రకటించింది. మరోవైపు జరిగిన శివశక్తి ఆపరేషన్లో మరో ఇద్దరు హతమయ్యారు. "ఎన్ని ఆపరేషన్లు జరుగుతున్నాయో చెప్పడం కష్టం. జమ్మూకశ్మీర్‌లోని అన్ని యూనిట్లు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నాయి" అని ఆ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. మే 15న షోపియాన్‌లోని కెల్లర్ అడవుల్లో మరో ముగ్గురు, నాదెర్ ప్రాంతంలో ఇంకో ముగ్గురు ఉగ్రవాదులను మట్టు పెట్టారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పహల్గాం కుట్రదారులను, ఆపరేషన్ మహాదేవ్ ద్వారా నాటి ఊచకోతలో పాల్గొన్న ముష్కరులను హతమార్చామని ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌లో భారత దళాలు.. సరిహద్దు నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాక్ లక్ష్యాలపై దాడి చేశాయని చెప్పారు. మన బలగాలు విసిరిన పంజా దెబ్బకు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం ఘటనకు ముందు పీఓకేలోని 42 లాంచ్ ప్యాడ్లలో 110 నుంచి 130 మంది వరకు ఉగ్రవాదులు ఉన్నారని నిఘా వర్గాలు వెల్లడించాయి. కశ్మీర్లో 70 నుంచి 75 మంది చురుగ్గా ఉన్నారని, జమ్మూ, రాజౌరీ, పూంచ్‌లలో 60 నుంచి 65 మంది ఉగ్రవాదుల కదలికలను గుర్తించినట్లు పేర్కొన్నాయి.

# అమెరికాతో ఒప్పందాలపై ఆచితూచి అడుగు

### - భారత్ వ్యూహాత్మక కార్యాచరణ

భారత్‌పై 25 శాతం సుంకాలతోపాటు పెనాల్టీ విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అంతటితో ఆగకుండా భారత్, రష్యా బంధంపై అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై భారత్ నిరాశకు గురైందని, రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో ముందుకువెళ్లాలనుకోవడం లేదని అంతర్జాతీయ మీడియా కథనం బ్లూమ్బర్గ్ నివేదిక పేర్కొంది. దాని ప్రకారం, భారత ప్రభుత్వం వాణిజ్య చర్చలు కొనసాగించాలని కోరుకుంటోంది. అగ్రరాజ్యం నుంచి కొనుగోళ్లను పెంచే మార్గాలను అన్వేషిస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. సహజవాయువు కొనుగోళ్లను కమ్యూనికేషన్ పరికరాలు, బంగారం దిగుమతులను పెంచే అంశాన్ని పరిశీలిస్తోంది. రానున్న మూడునాలుగేళ్లలో ఈ కొనుగోళ్ల కారణంగా అమెరికాతో భారత్ కున్న వాణిజ్య మిగులు కొంతమేర తగ్గే అవకాశం ఉంది. ట్రంప్ టారు తక్షణమే దీటుగా బదులిచ్చే యోచన మాత్రం చేయడం లేదని సమాచారం. అయితే కొత్త రక్షణ ఒప్పందాలను నరేంద్రమోదీ ప్రభుత్వం ఆమోదించే అవకాశం లేదని తెలుస్తోంది. ఎఫ్ 35 యుద్ధ విమానాల కొనుగోలుపై ఆసక్తి లేదని అమెరికా అధికారులకు భారత్ చెప్పినట్లు సమాచారం. న్యూఢిల్లీకి తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తున్న తరుణంలో అమెరికాకు ఇది గట్టి ఎదురువెళ్ళే అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా శత్రుభీకరమైన ఎఫ్-15 యుద్ధవిమానాలను మన దేశానికి విక్రయించేందుకు అమెరికా అంగీకరించింది. మోదీతో భేటీ అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేశారు. భారత్‌తో తాము దాదాపు నాలుగున్నర వేల కోట్ల డాలర్ల వాణిజ్య లోటును కలిగి ఉన్నామని ట్రంప్ గుర్తుచేశారు. దాన్ని తగ్గించడానికి వాషింగ్టన్ నుంచి ఢిల్లీ మరింత చమురు, గ్యాస్, మిలిటరీ హార్డ్వేర్ కొనుగోలు చేస్తుందని తెలిపారు.



సుంకాల విషయంలో మాత్రం భారత్‌నూ వదలబోమన్నారు. ఈ విషయంలో ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతోన్న సమయంలో 25 శాతం సుంకాలతోపాటు పెనాల్టీ అంటూ అధ్యక్షుడు విరుచుకుపడిన సంగతి తెలిసిందే.

**భారత్‌తో విభేదాలు ఒక్క రాత్రికే పోవు**

వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు రాత్రికి రాత్రే భారత్ తో ఉన్న విభేదాలు పరిష్కారం కావని అమెరికా అధికారి ఒకరు మీడియాతో మాట్లాడారు. బ్రిక్స్ సభ్యత్వం రష్యాతో చమురు కొనుగోళ్లు వంటి పలు అంశాలను అధ్యక్షుడు ప్రస్తావించిన సంగతి తెలిసిందేనన్నారు. భారత్‌తో నిర్మాణాత్మక చర్చలు జరుగుతున్నప్పటికీ.. ఈ సంక్లిష్ట సమస్యలు రాత్రికిరాత్రే పరిష్కారం అవుతాయని అనుకోవడం లేదని వ్యాఖ్యానించారు. భారత్-రష్యాల దీర్ఘకాల బంధం, బ్రిక్స్‌పై వ్యతిరేకత, వాణిజ్యం ఒప్పందం విషయంలో దేశ వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల్లోకి అమెరికాకు ప్రవేశం కల్పించడానికి మన ప్రభుత్వం సుముఖంగా లేకపోవడమూ ట్రంప్ ఆసహనానికి ప్రధాన కారణాలయ్యాయి.

# జగత్ కి 'లేడీ' బాగోతం

### పెళ్లైనక పెళ్లి చేసుకుని ఏకంగా ఎనిమిది మందికి టోకరా

పెళ్లికాని డబ్బున్న వ్యక్తులే ఆమె లక్ష్యం. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో వారి వివరాలు సేకరిస్తుంది. ఫేస్‌బుక్ ఇన్స్టాగ్రామ్లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెడుతుంది. ఆ తర్వాత తనకు విడాకులయ్యాయని, ఓ బిడ్డ కూడా ఉన్నట్లు అవతలి వాళ్లకు ఎమోషనల్‌గా దగ్గరవుతుంది. చివరికి వివాహం చేసుకుంటుంది. ఇలా ఒకటి, రెండు కాదు.. ఏకంగా ఎనిమిది పెళ్లిళ్లు చేసుకుంది. తొమ్మిదో పెళ్లి కోసం పావులు కదుపుతూ పోలీసులకు చిక్కింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌నకు చెందిన ఆమె బాగోతం



తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సమీరా ఫాతిమా ఉపాధ్యాయిని, ఎక్కువగా డబ్బు సంపాదించేందుకు ఆమె తప్పుడు మార్గాన్ని ఎంచుకుంది. వయస్సు మీదపడుతున్నా పెళ్లికాని ధనవంతులను లక్ష్యంగా చేసుకుంది. సామాజిక మాధ్యమాల్లో వారికి దగ్గరై.. విధిలేని పరిస్థితుల్లో విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, ఓ బిడ్డతో కలిసి ఒంటరిగా ఉంటున్నట్లు చెబుతుంది. చివరికి ముగ్గులో దించి పెళ్లి చేసుకుంటుంది. కొన్ని రోజులు గడిచాక. పథకం ప్రకారం వారి నుంచి డబ్బు డిమాండ్ చేస్తుంది. అవసరమైతే బెదిరించి బలవంతంగా వసూలు చేసేందుకు ఆమెకు ప్రత్యేక గ్యాంగ్ కూడా ఉంది. ఇలా గత 15 ఏళ్లల్లో ఎనిమిది పెళ్లిళ్లు చేసుకొని.. వారి నుంచి భారీ మొత్తంలో డబ్బు గుంజుకుంది.

సమీర తన నుంచి రూ.50 లక్షలు బలవంతంగా వసూలు చేసిందని ఆమె భర్తల్లో ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో కీలక విషయాలు బయటపడ్డాయి. ఆమె బాధితుల్లో రిజర్వ్ బ్యాంక్ సీనియర్ అధికారులు కూడా ఉండటం గమనార్హం. అయితే, ఎనిమిది మంది భర్తల నుంచి డబ్బులు వసూలు చేసిన నిందితురాలు, మరో పెళ్లి చేసుకునేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో గత నెల 28న నాగ్‌పూర్‌లోని ఓ టీ దుకాణం వద్ద ఆ వ్యక్తిని కలిసేందుకు వచ్చిన ఆమెను.. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

### షెడ్యూల్ విడుదల, పోటీలో బలమున్న బీజేపీ, బలం లేని విపక్షమూ సై



నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 3న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌కడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధనడ్ తన పదవిని వీడారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధనడ్కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలిగారు. 74 ఏళ్ల ధనడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 8నే ఫలితాలు వెల్లడి కానున్నాయి..

ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం.

ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 304 మంది మద్దతు అవసరం. లోక్ సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది. విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీలో వైరల్ ఫీవర్

### 100 మంది విద్యార్థులకు అస్వస్థత

అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీలో 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం యూనివర్సిటీలో యూజీ, పీజీ, పీహెచ్ కోర్సులకు కొత్తగా ప్రవేశాలు జరుగుతున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులకు వర్సిటీలో ప్రవేశాలు కల్పిస్తుంటారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల విద్యార్థులు అడ్మిషన్లు తీసుకుని వసతి గృహాల్లో ఉంటున్నారు.

అయితే ఇక్కడి వాతావరణం విద్యార్థులకు పడకపోవడంతో గత మూడు రోజులుగా దగ్గు, జలుబు. గొంతు నొప్పి, జ్వరంతో బాధపడుతున్నారు. తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని వర్సిటీ యాజమాన్యం అనంతపురం తీసుకెళ్లి ప్రత్యేకంగా చికిత్స అందిస్తోంది.

వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న విద్యార్థులను ప్రత్యేక గదుల్లో ఉంచి వారికి ప్రభుత్వ వైద్య సిబ్బందితో రక్త పరీక్షలు చేయించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులు ఇక్కడి వాతావరణానికి అలవాటు పడ్డాక వారి ఆరోగ్యం కుదుటపడే అవకాశం ఉంటుందని డాక్టర్ తెహర్నిశ తెలిపారు.



# మెరుపులకూ ఉంటుంది ఓ రికార్డు!

## ప్రపంచంలోనే అత్యంత పొడవైన మెరుపు 829 కి.మీ.

ఆకాశంలో అప్పుడప్పుడూ అద్భుతాల్లా కనిపించే మెరుపులకి కూడా రికార్డు ఉంటుంది తెలుసా? ప్రపంచంలోనే అత్యంత పొడవైన మెరుపు 829 కిలోమీటర్లట. అమెరికాలోని టెక్సాస్, కన్సాస్ మధ్య 2017 అక్టోబర్ 22న ఏర్పడింది. 2020 ఏప్రిల్ 29న 768 కిమీ పొడవుతో ఏర్పడిన మెరుపు రెండోస్థానంలో ఉంది.

ఇది కూడా అమెరికాలోని టెక్సాస్, మిసిసిపీ మధ్య ఏర్పడినట్టు శాస్త్రవేత్తలు గుర్తించారని ప్రపంచ వాతావరణ సంస్థ చెబుతోంది. అయితే, మెరుపు పొడవును కొలిచే ప్రక్రియలో 8 కిమీ ఎక్కువ లేదా తక్కువ ఉండొచ్చని డబ్ల్యూఎంవో వెల్లడించింది. సాధారణంగా ఇలాంటి భారీ మెరుపులు పెద్దపెద్ద తుపానులు వచ్చినప్పుడు కనిపిస్తుంటాయి.

ఈ సమయంలో చాలా ఎక్కువ దూరం ప్రయాణిస్తుంటాయి. దీనినే 'బోల్ట్ ఆఫ్ ది బ్లూ'గా పిలుస్తారు. మెరుపులు అత్యంత ప్రమాదకరం కూడా. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి భారీ మెరుపుల వల్ల ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నట్టు డబ్ల్యూఎంవో పేర్కొంది. అంతేకాకుండా పిడుగుపాటువల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు.. ప్రపంచవ్యాప్తంగా ఓ అధునాతన వాతావరణ హెచ్చరిక వ్యవస్థను తీసుకొచ్చేందుకు ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. 2027నాటికి ఇది అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

# రష్యాతో వ్యాపారం చేస్తున్నది మీరే

## ట్రంప్ హెచ్చరికలపై విరుచుకుపడిన చైనా



రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించే దేశాలపై భారీగా సుంకాలు విధిస్తానంటూ పదేపదే హెచ్చరికలు చేస్తోన్న అమెరికాపై మరోసారి చైనా విరుచుకుపడింది. వాస్తవానికి రష్యాతో అమెరికానే వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందని ఐక్యరాజ్యసమితిలోని బీజింగ్ డిప్యూటీ శాశ్వత ప్రతినిధి గెంగ్ షువాంగ్ వ్యాఖ్యానించారు. అమెరికా హెచ్చరికలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐరాస భద్రతా మండలిలో ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరాల అంశంపై చర్చ సమయంలో అమెరికా ప్రతినిధి చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. అనేక సందర్భాల్లో చెప్పినట్లే.. రష్యాకు ఎలాంటి ఆయుధాలను అందించలేదని స్పష్టం చేశారు. రష్యాతోపాటు ఉక్రెయిన్‌తో కూడా సాధారణ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నామన్నారు. అవి అంతర్జాతీయ చట్టాలకు లోబడే ఉన్నాయని, ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదన్నారు. వాస్తవానికి అమెరికానే ఇప్పటివరకు రష్యాతో వాణిజ్యం కొనసాగించిందని విమర్శించారు. ఇతరులు వాణిజ్య సంబంధాలు కొనసాగించకూడదు కానీ.. మీరు చేయొచ్చా? అని ఈసందర్భంగా ఆయన యూఎస్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం ఉక్రెయిన్‌లో సంక్షోభం కీలక దశలో ఉందని, దాని పరిష్కారానికి ఇది సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా ఇతరులపై నిందలు వేసి బలిపశువులను చేయడం మాని.. కాల్పుల విరమణ, కీవ్‌లో శాంతి నెలకొల్పడమనే అంశంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

మాస్కోతో వాణిజ్య సంబంధాలు కొనసాగించడాన్ని అమెరికా తీవ్రంగా తప్పుబడుతుంది. దీని కారణంగా ఉక్రెయిన్ యుద్ధం సాగించేందుకు రష్యాకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడుతోంది. ఆ దేశం నుంచి ఇంధనం కొనుగోలు చేసే భారత్, చైనాలతో సహా ఇతర దేశాలపై పెద్దఎత్తున సుంకాలు విధిస్తానని పలుమార్లు హెచ్చరించింది. ఈక్రమంలో భారత్‌పై 25శాతం సుంకంతోపాటు జరిమానాలు కూడా విధించింది.

# ఇదొక సైన్స్ అద్భుతం

## 30యేళ్లు క్రితంనాటి పిండమే నేటి శిశువు



దాదాపు 30 ఏళ్లపాటు శీతలీకరించిన ఒక పిండం ఇప్పుడు శిశువుగా పురుడుపోసుకుంది. ఇది ప్రపంచ రికార్డు అని నిపుణులు చెబుతున్నారు. ఇంత దీర్ఘకాలంపాటు భద్రపరిచిన పిండం.. శిశువుగా మారిన ఉదంతాలేవీ ఇప్పటివరకూ లేవని వివరించారు. అమెరికాలోని ఒహాయోకు చెందిన లిండ్సే, టిమ్ పియర్స్ జంటకు మగశిశువుగా ఈ పిండం జన్మించింది. ఇది సైన్స్ కాల్పనిక సినిమాలా ఉందని ఆ జంట.. సంభ్రమాశ్చర్యాలకు లోనైంది. వీరు సంతానం కోసం ఏడేళ్లు నిరీక్షించారు. వారి ప్రయత్నాలేవీ ఫలించకపోవడంతో.. లిండా ఆర్చర్డ్ అనే మహిళకు సంబంధించిన పిండాన్ని స్వీకరించాలని నిర్ణయించారు.

సహజసిద్ధంగా సంతానం కలగకపోవడంతో 1994లో లిండా ఆర్చర్డ్.. ఐవీఎఫ్ విధానంవైపు మొగ్గారు. ఇందుకోసం వైద్యులు.. ఆమె అండాలు, ఆమె భర్త వీర్యకణాలతో ఫలదీకరణ చేయించి నాలుగు పిండాలను వృద్ధి చేశారు. ఇందులో ఒక పిండం ద్వారా లిండా ఆర్చర్డ్ ఆడ సంతానాన్ని పొందారు. మిగతా మూడు పిండాలను భద్రపరిచారు. ఆ తర్వాత భర్తనుంచి విడిపోయినప్పటికీ ఆ పిండాలను ఆర్చర్డ్ వదులుకోలేదు. వాటిని పరిశోధనకు లేదా గుర్తుతెలియని కుటుంబానికి దానమివ్వడం ఆమెకు ఇష్టంలేదు. పిండాలను భద్రపరిచేందుకు ఆమె.. ఏటా వేలాది డాలర్లను చెల్లించారు. తర్వాత ఒక క్రిస్టియన్ పిండ దత్తత కేంద్రం.. వాటి బాధ్యతను స్వీకరించింది. అమెరికాలోనే ఉండే వివాహిత, శ్వేతజాతి క్రిస్టియన్ జంటకు ఆ పిండాలను ఇవ్వాలని ఆర్చర్డ్ నిర్దేశించారు. ఈ షరతులు లిండ్సే, టిమ్ జంటకు సరిపోలాయి. దీంతో రెండు పిండాలను లిండ్సే గర్భంలోకి ప్రవేశపెట్టారు. అందులో ఒకటి శిశువుగా వృద్ధి చెందింది. ఆర్చర్డ్కు ఇప్పుడు 62 ఏళ్లు. ఆమె కుమార్తెకు 30 ఏళ్లు. శిశువుగా మారిన తన పిండం ఫోటోను చూసి ఆర్చర్డ్ సంతోషపడ్డారు.

# మరోసారి చెలరేగిన ట్రంప్

## 70 దేశాలకు భారీగా అదనపు సుంకాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. దాదాపు 70 దేశాలపై ఉన్న సుంకాలను పెంచారు. 10శాతం నుంచి 41శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశారు. ఇందులో సిరియాపై అత్యధికంగా 41శాతం టారిఫ్‌ను విధించారు. కెనడానుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ఇప్పటికే ఉన్న 10శాతం సుంకాలకు అదనంగా 40శాతం జత చేశారు. ఇక, భారత్‌పై 25శాతం టారిఫ్ విధించారు. అయితే, పాకిస్థాన్ దిగుమతులపై 29 శాతంగా ఉన్న టారిఫ్‌ను 19 శాతానికి తగ్గించడం గమనార్హం.

ఇక జాబితాలో లేని దేశాలనుంచి దిగుమతయ్యే వస్తువులపై 10 శాతం సుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. పరస్పర సుంకాల నేపథ్యంలో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే ఆయన సుంకాలను సవరించారు. ఈ సవరించిన టారిఫ్‌లు ఏడు రోజుల్లో అమల్లోకి రానున్నాయి. అయితే, భారత్, కెనడా దిగుమతులపై విధించిన టారిఫ్‌లు మాత్రం ఆగస్టు 1నుంచే అమల్లోకి వస్తాయని అధ్యక్షుడు ఇప్పటికే స్పష్టంచేశారు.

# వాళ్ల చమురు బంధమే ఇబ్బంది కరం: రుబియో



భారత్ కొంటున్న చమురుతోనే ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని రష్యా కొనసాగించగలుగుతోందని, ఇదే భారత్‌తో చర్చల్లో తమను ఇబ్బందిపెట్టే అంశమని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో స్పష్టం చేశారు. 'ప్రపంచ వాణిజ్యంలో భారత్ వాటాదారు. వ్యూహాత్మక భాగస్వామి. అయితే అన్ని అంశాల్లో మాదిరిగా విదేశాంగ విధానంలోని ప్రతి విషయంలో 100 శాతం సమయం కేటాయించడం సాధ్యం కాదు' అని గురువారం ఫాక్స్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రుబియో పేర్కొన్నారు.

'భారత్‌కు భారీగా ఇంధన అవసరాలున్నాయి. అన్ని దేశాల్లాగే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు చమురు, బొగ్గు, గ్యాస్ కొనగలిగే శక్తి దానికి ఉంది. అయితే ఆ దేశం రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఆంక్షలవల్ల అక్కడ చమురు చౌకగా లభిస్తోంది. దురదృష్టవశాత్తూ అదే యుద్ధంలో మనగలగడానికి రష్యాకు ఉపయోగపడుతోంది' అని ఆయన వ్యాఖ్యానించారు.

# 247 పరుగుల వద్ద ముగిసిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్

## చెలరేగిన సిరాజ్, ప్రసిధ్ - 'బాజ్ బాల్'కి బ్రేక్ వేసిన భారత్ బౌలర్లు




ఇంగ్లండ్‌తో ఐదో టెస్ట్‌లో టీమిండియా పుంజుకుంది. బ్యాటింగ్ తడబడిన భారత్.. బౌలింగ్‌లో దుమ్మురేపింది. మహమ్మద్ సిరాజ్(4/86), ప్రసిధ్ కృష్ణ(4/62) నాలుగేసి వికెట్లతో చెలరేగడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌటైంది. జాక్ క్రాలీ(57 బంతుల్లో 14 ఫోర్లతో 64), హ్యారీ బ్రూక్(64 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. బెన్ డకెట్(38 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43) దూకుడుగా ఆడాడు. తీవ్రంగా గాయపడిన క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు దిగలేదు. భారత బౌలర్లలో సిరాజ్, ప్రసిధ్ కృష్ణతో పాటు ఆకాష్ దీప్ ఓ వికెట్ పడగొట్టాడు.

అంతకుముందు 204/6 ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన టీమిండియా 69.4 ఓవర్లలో 224 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు కరుణ్ నాయర్(109 బంతుల్లో 8 ఫోర్లతో 57), వాషింగ్టన్ సుందర్(55 బంతుల్లో 3 ఫోర్లతో 26) నిరాశపర్చారు. ఇంగ్లండ్ బౌలర్లలో గస్ అట్కిన్సన్(5/33) ఐదు వికెట్లు తీయగా.. జోష్ టంగ్(3/57) మూడు వికెట్లు పడగొట్టాడు. క్రిస్ వోక్స్‌కు ఓ వికెట్ దక్కింది. ఇంగ్లండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది.

ఇంగ్లండ్ ఓపెనర్ల బాజ్ బాల్ ఆట చూసిన తర్వాత ఈ మ్యాచ్‌లో టీమిండియా పుంజుకుంటుందని ఎవరూ అనుకోలేదు. కానీ భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి ఇంగ్లండ్‌ను కట్టడి చేశారు. ముఖ్యంగా సిరాజ్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు.

ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలీ బాజ్ బాల్ గేమ్‌తో తమ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించారు. స్విచ్ హిట్, రివర్స్ స్వీప్, రివర్స్ స్కూప్ షాట్లతో భారత బౌలర్లపై విరుచుకుపడ్డారు. టీ20 తరహా బ్యాటింగ్‌తో చెలరేగారు. దూకుడుగా ఆడుతున్న బెన్ డకెట్‌ను ఆకాష్ దీప్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చి తొలి వికెట్‌కు నమోదైన 92 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. క్రీజులోకి ఓలీ పోప్ రాగా.. 42 బంతుల్లో జాక్ క్రాలీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో ఇంగ్లండ్ 16 ఓవర్లలోనే 109/1 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.

రెండో సెషన్‌లో భారత బౌలర్లు జూలు విదిల్చారు. సెంచరీ దిశగా సాగిన జాక్ క్రాలీ(64)ని ప్రసిధ్ కృష్ణ క్యాచ్ ఔట్ చేశాడు. ఆ కాసేపటికే ఓలీ పోప్‌ను సిరాజ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. రివ్యూ ద్వారా భారత్ ఈ ఫలితాన్ని రాబట్టింది. ఈ పరిస్థితుల్లో జోరూట్, హ్యారీ బ్రూక్ ఆచితూచి ఆడారు. పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా మారడంతో ఇంగ్లండ్ పరుగుల వేగం తగ్గింది. ప్రమాదకర జోరూట్(22)ను సిరాజ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. ఆ వెంటనే జాకోబ్ బెతెల్(6)ను కూడా సిరాజ్ ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. మరోవైపు జెమీ స్మిత్(8), జెమీ ఓవర్టన్‌లను తన వరుస ఓవర్లలో ప్రసిధ్ కృష్ణ వెనక్కి పంపాడు. దాంతో ఇంగ్లండ్ 215/7 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది.

ఆఖరి సెషన్‌లో గస్ అట్కిన్సన్‌తో కలిసి హ్యారీ బ్రూక్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. బౌండరీలతో జోరు కనబర్చిన అట్కిన్సన్‌ను ప్రసిధ్ కృష్ణ పెవిలియన్ చేర్చాడు. జోష్ టంగ్(0 నాటౌట్) సాయంతో హ్యారీ బ్రూక్ భారీ షాట్లతో వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఆటకు వర్షం అంతరాయం కలిగించింది. ఆ తర్వాత తిరిగి ప్రారంభం కాగా.. బ్రూక్ 57 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. స్ట్రైకింగ్ తీసుకుంటూ ఒంటరి పోరాటం చేశాడు. బ్రూక్‌ను సిరాజ్ క్లీన్ బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది.

# భారత పర్యటనకు మెస్సీ

- **క్రికెట్ గ్రౌండ్‌లో గోట్ సందడి?**
- **డిసెంబర్ 14న వాంఖడే స్టేడియంలో క్రికెట్ మేజిక్**
- **సచిన్, ధోనీ, విరాట్, రోహిత్‌తో మెస్సీ ఫ్రెండ్లీ మ్యాచ్?**
- **ప్రమోషనల్ టూర్లో ముంబయి, కోల్కతా, ఢిల్లీ పర్యటన**
- **ఇడెన్ గార్డెన్స్‌లో 'గోట్ కప్'**
- **మెస్సీ గౌరవార్థం ప్రత్యేక మ్యాచ్**
- **చిన్నారుల కోసం ఫుట్‌బాల్ వర్క్‌షాప్, కోల్‌కతాలో ప్రత్యేక కార్యక్రమాలు**
- **2011 తర్వాత భారత్‌కు మెస్సీ రీ-ఎంట్రీ.. ఫ్యాన్స్‌కు పండగే!**



అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత్ పర్యటనకు సిద్ధమయ్యాడు. డిసెంబర్ 13 నుంచి 15 వరకు ముంబయి, ఢిల్లీ, కోల్‌కతాల్లో అభిమానులను కలవనున్నాడు. ఇదే పర్యటనలో టీమిండియా దిగ్గజ క్రికెటర్లతో మైదానంలో మెస్సీ బ్యాట్ చేతబట్టి దర్శనమివ్వనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రమోషనల్ టూర్‌లో భాగంగా మెస్సీ రానున్నాడు. గత 14 ఏళ్లలో మెస్సీ భారత్‌కు రావడం ఇది రెండోసారి అవుతుంది. చివరిసారిగా 2011లో అర్జెంటీనా ఫుట్బాల్ వరల్డ్ కప్‌ను నెగ్గాక కోల్‌కతా వేదికగా జరిగిన ఓ ఈవెంట్‌లో మెస్సీ పాల్గొన్నాడు.

డిసెంబర్ 14న మెస్సీ ముంబయికి రానున్నాడు. వాంఖడే స్టేడియంలో దిగ్గజ క్రికెటర్లతో మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. ఆ రోజు గ్రౌండ్‌ను బ్లాక్ చేయాలని ఇప్పటికే ఎంసీఏను ఓ ఏజెన్సీ కోరింది. ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమోదించింది. సచిన్, ధోనీ, రోహిత్, విరాట్.. ఇలా మాజీ, ప్రస్తుత క్రికెటర్లతో మెస్సీ మ్యాచ్ నిర్వహించేందుకు ఆర్గనైజర్లు ప్రణాళికలను సిద్ధం చేశారు. ఒక్కసారి షెడ్యూల్ ఫైనల్ అయ్యాక ప్రకటన చేసే అవకాశం ఉంది" అని ముంబయి క్రికెట్ అసోసియేషన్ వర్గాలు తెలిపాయి. కోల్‌కతాలో చిన్నారుల కోసం ఫుట్బాల్ వర్క్‌షాపును ఏర్పాటుచేయనున్నాడు. ఈడెన్ గార్డెన్స్‌లో అతడి గౌరవార్థం 'GOAT CUP' మ్యాచ్ నిర్వహిస్తారని సమాచారం.

### ఇక కేరళ పర్యటన కష్టమే..

అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు వచ్చే అక్టోబర్ లేదా నవంబర్లో కేరళకు వస్తుందని ఆ రాష్ట్ర మంత్రి అబ్దుల్రెహమాన్ జూన్ 6న వెల్లడించారు. గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మద్దతుగా నిలిచింది. కానీ, ఇప్పుడు మెస్సీ డిసెంబర్లో భారత్‌కు వస్తాడని షెడ్యూల్ ఖరారయ్యే తుదిదశలో ఉన్నందున.. అంతకుముందు వచ్చే అవకాశం కష్టమే.

# గాయం కాదు... వ్యూహమే!"

## రోహిత్, కోహ్లీ టెస్టు వీడ్కోలు వెనుక అసలేముంది? జయ్‌దేవ్ షా సంచలన వ్యాఖ్యలు




ఒకే సారి ఇద్దరు దిగ్గజులు టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పడం అభిమానులను షాక్‌కి గురిచేసింది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలకడం వెనుక ఎలాంటి కారణాలున్నాయన్నదానిపై ఇప్పుడు తీవ్ర చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా రోహిత్ శర్మను చివరి టెస్టు నుంచి పక్కన పెట్టడం, కొత్త ప్లేయర్లపై మేనేజ్‌మెంట్ దృష్టి సారించడం వంటి అంశాలపై మాజీ మేనేజర్ జయ్‌దేవ్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదంతా గంభీర్ నేతృత్వంలోని కొత్త వ్యూహాల ఫలితమేనా?

ఆ టెస్టు సిరీస్‌కు ముందు రోహిత్ శర్మకు బాబు పుట్టాడు. కొన్ని రోజులకే రోహిత్ గ్రౌండ్‌లోకి వచ్చినా పెద్దగా పరుగులు చేయలేదు. దీంతో అతడు అంతగా ఫామ్‌లో లేడని చివరి టెస్టు తుది జట్టు నుంచి తప్పించారు. కానీ, ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును గెలిపించాడు. అప్పుడే అతడు టెస్టుల కంటే పరిమిత ఓవర్ల క్రికెట్‌నే ఎక్కువగా ఆడాలని నిర్ణయించుకున్నాడు.

మేనేజ్‌మెంట్ కూడా కొత్త చాంపియన్ షిప్ కోసం సిద్ధమవుతోంది. రెండేళ్ల సీజన్‌కు కొత్త ప్లేయర్లను రెడీ చేయడంపై దృష్టి పెట్టినట్లు అప్పటికే సంకేతాలు ఇచ్చింది. మరోవైపు రోహిత్ శర్మ రెండేళ్లపాటు టెస్టు క్రికెట్‌లో కొనసాగడానికి సిద్ధంగా లేనట్లు కనిపించాడు. అతడికి గాయాల బెడద కూడా ఉంది. ఐపీఎల్‌లోనూ కొన్ని మ్యాచులు ఆడకపోవడం చూశాం. అందుకే, రోహిత్ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకొని ఉంటాడని అనుకుంటున్నా. కొత్తతరం కూడా కెప్టెన్సీతోపాటు జట్టు నుంచే వైదొలగాలని అనుకోవడం నిజంగా అద్భుతమే" అని జయేవ్ వ్యాఖ్యానించారు.

గత టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెప్పాడు. ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్న అతడు 2027 ప్రపంచకప్‌పై దృష్టిసారించాడు. అప్పటివరకూ ఫిట్నెస్‌ను కాపాడుకోవాలని.. వన్డే ప్రపంచకప్‌ను నెగ్గి తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలనేదే అభిమానుల ఆకాంక్ష. అతడి సారథ్యంలో వరల్డ్ కప్ నెగ్గితే.. అప్పుడు ధోనీ సరసన చేరే అవకాశం ఉంది. ధోనీ నాయకత్వంలో టీమ్ ఇండియా టీ20, వన్డే, ఛాంపియన్స్ ట్రోఫీలను సాధించిన సంగతి తెలిసిందే.

# నాడు విరాట్ కన్నీటి పర్యం: చాహల్




టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశానని వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తెలిపాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఓటమిని కోహ్లీ తట్టుకోలేకపోయాడని గుర్తు చేసుకున్నాడు. కోహ్లీతో పాటు జట్టులోని ఆటగాళ్లంతా కన్నీటి పర్యంతమయ్యారని చెప్పాడు. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఈ ప్రపంచకప్‌లో అసాధారణ ప్రదర్శనతో సెమీస్ చేరిన భారత్.. తుదిలో విజయాన్ని చేజార్చుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగ్గా.. టీమిండియా గెలుపు కోసం జడేజా, ధోనీ ఆఖరి వరకు పోరాడారు. కానీ చివర్లో ధోనీ రనౌట్‌గా వెనుదిరిగడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఆ పరాజయాన్ని భారత అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోయారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చాహల్.. ఈ మ్యాచ్‌ను గుర్తు చేసుకున్నాడు. '2019 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఓటమి తట్టుకోలేక కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. అతనే కాదు జట్టులోని ఆటగాళ్లంతా ఏడ్చారు. నేనే చివరిగా క్రీజులో నుంచి వచ్చా. కోహ్లీని దాటి ముందుకెళ్తుంటే అప్పటికే అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. ధోనీకి అదే ఆఖరి మ్యాచ్. ఆ క్షణమే బౌలింగ్‌లో నేను 15పరుగులు తక్కువగా ఇవ్వాల్సిందని అనిపించింది. నేను ఇంకొంచెం ఉత్తమంగా బౌలింగ్ చేసి ఉంటే బాగుండేదనిపించింది.'అని చాహల్ పేర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో చాహల్ 10 ఓవర్లో 63 పరుగులిచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు.

ఈ ఓటమి కారణంగా విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఒక్క ఐసీసీ టైటిల్‌ను అందించలేకపోయాడు. అతని సారథ్యంలో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అతని సారథ్యంలో టీమిండియా 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరడం, 2019 వన్డే ప్రపంచకప్ సెమీస్, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ చేరింది. కానీ తుదిలో టైటిల్ అందుకోలేకపోయింది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.

# చిరు బర్త్‌డేకి భారీ అప్‌డేట్స్



మెగాస్టార్ బర్త్‌డే అంటే ఫ్యాన్స్‌కి పండగే. చిరంజీవి లేటెస్ట్ చిత్రాన్ని దర్శకుడు అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న సినిమానుంచి త్వరలోనే రెండు భారీ అప్డేట్స్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ సిద్ధమవుతోందట. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు కానుకగా ఆగస్టు 22న చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌తోపాటు, సినిమా రిలీజ్ డేట్‌ను కూడా ప్రకటించొచ్చని వినిపిస్తోంది. ఇక ఈ సినిమాలో చిరు పాత్ర అభిమానులకు ఫుల్ మీల్స్ పెట్టడం ఖాయమని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. స్టార్ బ్యూటీ నయనతార హీరోయిన్‌గా నటిస్తోన్న చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నాడు. వచ్చే సంక్రాంతికి సినిమా రావొచ్చన్న టాక్‌ను చిత్రబృందం కన్ఫర్మ్ చేస్తుందేమో చూడాలి.

## ‘అవతార్’ సిరీస్‌కు నేనే దర్శకుడిని..



తెరపై ‘అవతార్’ ప్రపంచాన్ని సృష్టించి, ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచారు హాలీవుడ్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్. ఆ ఫ్రాంచైజీలో రూపొందుతున్న మూడో భాగం ‘అవతార్: ఫైర్ అండ్ యాష్’ డిసెంబరు 19న విడుదల కానుంది. ఇటీవల ట్రైలర్ రిలీజ్ అయిన నేపథ్యంలో కామెరూన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇప్పటికే ప్రకటించిన ‘అవతార్ 4’, ‘అవతార్ 5’కు తాను డైరెక్షన్ చేయకపోవచ్చన్న రూమర్స్‌పై స్పందించారు. వయసు పెరుగుతున్నా తాను ఆరోగ్యంగానే ఉన్నానని, ‘అవతార్ సిరీస్‌లోని తదుపరి చిత్రాలకు తానే దర్శకత్వం వహిస్తానని 71 ఏళ్ల కామెరూన్ స్పష్టం చేశారు. ఆ రెండూ పూర్తికావడానికి ఆరేడేళ్లు పడుతుందన్నారు. ఆ సిరీస్‌లో భాగంగా మరో రెండు చిత్రాలకు సంబంధించి కథాలోచన ఉందని, అవి తెరకెక్కిస్తానో లేదోనని గతంలో ఓసందర్భంలో పేర్కొన్నారు. 2009లో ‘అవతార్, 2022లో ‘అవతార్ 2’ విడుదలైన సంగతి తెలిసిందే. ‘అవతార్ 4’ని 2029లో, ‘అవతార్ 5’ని 2031లో రిలీజ్ చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. పండోరా గ్రహాన్ని కాపాడటానికి జేక్ కుటుంబం యాష్ ప్రజల నాయకురాలు వరంగ్టన్‌తో చేసే పోరాటంతో కూడిన ‘అవతార్ 3’ ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

## డేట్లు మారుతున్నా ఘాటి డౌటే!



టాలీవుడ్ స్వీటీ అనుష్కశెట్టి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం ‘ఘాటి’. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి డైరెక్ట్ చేసిన క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం పలు కారణాలతో వాయిదా పడుతోంది.అయితే,ఈ చిత్రాన్ని సెప్టెంబర్‌లో గ్రాండ్ రిలీజ్ చేస్తారనే బజ్ సినీ సర్కిల్స్‌లో జోరుగా వినిపిస్తోంది. కానీ, ఇప్పుడు ఈ డేట్‌లో కూడా ఘాటి రిలీజ్ కాదని చిత్ర వర్గాల ఇన్‌సైడ్ టాక్. తొలుత సెప్టెంబర్ 5న చిత్రాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్‌చేసినా, ఆ రోజున మరికొన్ని సినిమాలు రిలీజ్ అవుతుండటంతో సినిమాను పోటీలో దింపకూడదని భావిస్తున్నారట.ఇక ఈ చిత్రాన్ని అక్టోబర్, నవంబర్ లేదా డిసెంబర్ నెలలో ఖాళీగా ఉన్న స్లాట్‌ను చూసి రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోందట. ఈ సినిమాలో అనుష్క తనదైన పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను కట్టి పేడయడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక ఈ సినిమాను యూవి క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా ప్రొడ్యూస్ చేసింది. మరి ఘాటి చిత్రం తన రిలీజ్ డేట్‌ను ఎప్పుడు ఫిక్స్ చేసుకుంటుందో చూడాలి.

## అందుకే హిందీలో రిజెక్టయ్యా..



‘అనగనగా’తో ఇటీవల మంచి విజయం అందుకున్నారు నటుడు సుమంత్. ఆ మూవీ డైరెక్టర్ సన్నీ సంజయ్‌తో కలిసి ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్నారాయన. అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. సినీ నేపథ్యం ఉన్న వారిని ఆడిషన్ చేస్తారా? అని ఓ అభిమాని అడగ్గా సుమంత్ స్పందించారు. “ఫిల్మ్ బ్యాక్ గ్రౌండ్ ఉన్నవారికి ఇండస్ట్రీలోకి ప్రవేశించడం తేలికేగానీ.. అది కొంతవరకే హెల్ప్ అవుతుంది. ఓ స్థాయి దాటాక ఎవరైనా ఆడిషన్ ఇవ్వాల్సిందే. కొన్నాళ్ల క్రితం నేను నాలుగైదు హిందీ ప్రాజెక్టులకు ఆడిషన్స్ ఇచ్చా. రిజెక్ట్ అయ్యా. హిందీ భాషపై పట్టులేకపోవడం వల్లే తిరస్కరించి ఉంటారని అనుకుంటున్నా” అని వివరించారు. తనకు సినిమాలే ప్రపంచమని, ఒకవేళ నటుడు కాకపోయి ఉంటే ఆ రంగానికి సంబంధించి ఏదోక పని చేసేవాడినని మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు.

## ఓటీటీకి 3 బీహెచ్‌కె, తమ్ముడు



తమిళం సహా తెలుగు ఆడియెన్స్‌కి బాగా దగ్గరైన కోలీవుడ్ హీరోస్‌లో నటుడు సిద్ధార్థ్ ఒకరు. సిద్ధార్థ్ నటించిన రీసెంట్ చిత్రమే “3 బిహెచ్‌కె”. దర్శకుడు సాయి గణేష్ తెరకెక్కించిన ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా డీసెంట్ రన్ అందుకుంది. నటుడు శరత్‌కుమార్, దేవయాని, చైత్ర జె ఆచార్ తదితరులు నటించిన చిత్రం ఎట్టకేలకు ఓటిటిలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. ఈ చిత్రం కోసం ఎదురు చూస్తున్న వారికి ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో వారు నేటినుంచి అందుబాటులోకి తీసుకొచ్చేసారు.ఇందులో నేటినుంచి తమిళ్ సహా తెలుగులో చిత్రం అందుబాటులోకి వచ్చింది. అప్పుడు మిస్‌అయ్యి ఇప్పుడు చూడాలనుకునేవారు అమెజాన్‌లో చూడొచ్చు. ఈ సినిమాకి అమృత్ రామ్‌నాథ్ సంగీతం అందించగా.. అరుణ్ విశ్వ నిర్మించారు.

అలాగే, టాలీవుడ్ యూత్‌స్టార్ నితిన్ హీరోగా సప్తమిగౌడ, వర్ష బొల్లమ్మ ఫీమేల్ లీడ్‌లో దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన చిత్రం “తమ్ముడు”. సీనియర్ నటి లయ టాలీవుడ్ కంబ్యాక్ ఇస్తూ చేసిన సినిమా ఊహించిన రీతిలో సక్సెస్ అందుకోలేదు. అయితే ఈ సినిమా ఫైనల్‌గా నెలలోపే ఓటీటీ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఇక ఈ చిత్రాన్ని నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకోగా..ఇందులో హిందీ వినా అన్ని ముఖ్యభాషల్లో సినిమా అందుబాటులోకి వచ్చింది. ఇక ఈ సినిమాకి దిల్‌రాజు–శిరీష్‌లు నిర్మాణం వహించగా అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చారు.

## రామాయణ కోసం బయోపిక్ వదిలేశాడు

రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం ‘రామాయణ’. ఈ సినిమా కోసం కిశోర్ కుమార్ బయోపిక్‌ను రణబీర్ వదులుకున్నారని బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ బసు తెలిపారు. దివంగత గాయకుడు, నటుడు కిశోర్ కుమార్ బయోపిక్ గురించి అనురాగ్ బసు మాట్లాడుతూ.. “నేను రణబీర్‌తో మరో సినిమా చేయాలని ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నా. కానీ, మా ప్రయత్నాలు ఫలించడం లేదు. రణబీర్ తన జీవితంలో ఏ విషయంలోనైనా నిజాయతీగా నిర్ణయాలు తీసుకుంటాడు. రామాయణ ఆఫర్ వచ్చినప్పుడే కిశోర్ కుమార్ బయోపిక్‌లోనూ అవకాశం వచ్చింది. ఈ రెండింటిలో ఏదో ఒకటి ఎంపిక చేసుకోవడం కష్టం. రెండూ గొప్ప చిత్రాలే. ఫైనల్‌గా రణ్‌బీర్ రామాయణను ఎంపిక చేసుకున్నాడు. ఈ సినిమా కోసం ఆ బయోపిక్‌ను వదులుకున్నారు” అని తెలిపారు. అనురాగ్ బసు కాంబినేషన్‌లో రణబీర్ హీరోగా ‘బర్ఫీ’, ‘జగ్గా జాసూస్’ రెండు సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. ఇక కిశోర్‌కుమార్ బయోపిక్‌లో ఆమిర్‌ఖాన్ నటించనున్నట్టు వస్తోన్న వార్తలపై అనురాగ్ బసు స్పందిస్తూ.. ఇప్పుడే చెప్పలేనన్నారు. అన్నీ ఓకే అయ్యాక అగ్రిమెంట్ మీద సంతకం చేసిన తర్వాతనే అధికారికంగా వెల్లడిస్తానన్నారు.



## యూట్యూబ్‌లో.. ‘సితారే జమీన్ పర్’



‘సితారే జమీన్ పర్’ సినిమాను ప్రారంభించిన నాటినుంచి ఓటీటీలో విడుదల చేయనని ఆమిర్ ఖాన్ ఎన్నో సందర్భాల్లో వెల్లడించిన సంగతి తెలిసిందే. అన్నట్టుగానే థియేటర్లో మంచి ఆదరణను సొంతం చేసుకున్న తర్వాత ఈ సినిమాను ఆయన నేటినుంచి తన అధికారిక యూట్యూబ్ ఛానల్లో అందుబాటులోకి తీసుకువచ్చారు. దీన్ని చూసేందుకు అద్దె రూ.100 అని ఆమిర్ టీమ్ ప్రకటించింది. అయితే, కొన్ని డివైజ్‌లలో అద్దె రూ.179 చూపిస్తుండడంతో ఫిర్యాదులు మొదలయ్యాయి. తాజాగా దీనిపై ఆయన టీమ్ క్షమాపణలు తెలిపింది. ‘కొన్ని డివైజ్లలో అద్దె ఎక్కువ చూపిస్తోందని మా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో అందరినీ క్షమాపణలు కోరుతున్నాం. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. వీలైనంత త్వరలో దీన్ని పరిష్కరిస్తాం. అర్థం చేసుకొని సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు’ అని తెలుపుతూ పోస్ట్ పెట్టింది. తాను మొదటినుంచి ఓటీటీ వ్యతిరేకినని చెప్పిన ఆమిర్ ఇండస్ట్రీని కాపాడడం కోసమే తన సినిమాలను యూట్యూబ్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే గతంలో తాను నటించిన చిత్రాలను కూడా యూట్యూబ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. తక్కువ ధరకే సినిమా ఎక్కువమందికి చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.